# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **డి.06-08-2014 బుధవారం** ఉదయం గం.10.30 ని.లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,
విజయవాడ, తేది: 28-07-2014.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/1- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

2/2 - ప్రత్యేక అధికారి పాలనలో విధించినటువంటి అన్ని రకాల పన్నులపై చర్చించి పున:పరిశీలించి పాత పన్నుల విధానాన్ని (డి.30-9-2010నకు ముందు ఉన్నటువంటి పన్నులు) కొనసాగించే విధముగా ప్రతిపాదించడమైనది.

3/3- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగులకు వేతనాలను 010 పద్దు అమలుచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కౌన్సిల్ నందు తగు నిర్ణయం తీసుకోవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

4/4- కర్మల భవనాలు, కళ్యాణ మండపాలు ప్రైవేటు వ్యక్తులకు అప్పగిస్తూ తీసుకున్నటువంటి నిర్ణయాలను చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

5/5- భూగర్భ డ్రైనేజీల కొరకు త్రవ్వినటువంటి రోడ్డులలో తక్షణం రోడ్ల నిర్మాణం చేపట్టగలరు.

6/6- విజయవాడ నగరంలో పేద, మధ్య తరగతి నివసించేటటువంటి ప్రాంతాలలో చాలా మంది నివాసితులకు ఇంటి పన్నులు లేనందున తక్షణం వారికి ఇంటి పన్నులు వేసే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

7/7- 200 స్క్వేర్ మీటర్ల వరకు నిర్మించేటటువంటి భవనాలకు G + 2 నిర్మించే విధంగా జి.ఓ.ను మార్పు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తగు నిర్ణయం తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

8/8- రూ.2/-లుకే 20 లీ. విజయవాడ నగర ప్రజలకు మినరల్ వాటర్ అందించేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

9/9- విజయవాడ నగరం మొత్తం U.G.D. పూర్తయినందు వలన అదనముగా ఒక్కొక్క సర్కిల్‌కి రెండు ఎయిర్‌టెక్ (Air Tech.,) మిషన్లు కొనుగోలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

10/10- పారిశుధ్య కార్మికులకు, అన్ని విభాగాలలో వున్న కాంట్రాక్టు వర్కర్లకు క్రమం తప్పకుండా వేతనాలు చెల్లించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

11/11- ప్రతి నెలా వృద్ధులు, వితంతు, వికలాంగ, అభయ హస్తం పెన్షన్లు ఒకటవ తేదీ నుండి ఐదవ తేదీ వరకు ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

12/12- CR. No.295, dt.5-2-2010న విజయవాడ నగర కౌన్సిల్ ద్వారా ఏకగ్రీవంగా ఆమోదించినటువంటి స్వర్గీయ వై.యస్. రాజశేఖర్ రెడ్డి గారి పేరును ఇన్నర్ రింగ్ రోడ్డుకు నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

13/13- కృష్ణా నది వరద ముంపుకు బారి నుండి కాపాడుటకు భూపేష్ గుప్తా నగర్ నుండి ప్రకాశం బ్యారేజి వరకు రిటైనింగ్ వాల్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

14/14- అనేక సంవత్సరములుగా విజయవాడ నగరంలో ప్రభుత్వ దేవాదాయ మరియు కొండ ప్రాంతాల్లో నివసిస్తున్నటువంటి నివాసితులకు పట్టాలు మంజూరుచేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తగు నిర్ణయం తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

15/15- నగరంలోని అర్హులైన లబ్దిదారులకు ఇళ్ళు నిర్మించి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

16/16- విజయవాడ నగరంలో కనకదుర్గ వారధి దగ్గర బెంజి సర్కిల్ వద్ద త్వరగా ఫ్లై ఓవర్‌లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

17/17- రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు రాకుండా వైద్య సిబ్బందిని ఇంటి ఇంటికి పంపించి వ్యాధుల బారిన పడకుండా తగు సూచనలు, సలహాలు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

18/18- 2013 మూడవ విడత జరిగినటువంటి రచ్చబండలోని అర్హులైన లబ్దిదారులకు త్వరగా తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

19/19- నగరంలోని స్వయం సహాయక సంఘ మహిళలకు వారికి సంబంధించినటువంటి పనులను వారే చేసుకునే విధంగా శిక్షణా తరగతులు నిర్వహించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

20/20-విజయవాడ నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ పరిపాలన కాలంలో పెంచిన మంచినీరు, డ్రైనేజి ఛార్జీలను పూర్తిగా రద్దు చెయ్యాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

21/21- నగర ప్రజలపై మోపిన చెత్త పన్ను (యూజర్ ఛార్జీలు) పూర్తిగా రద్దు చెయ్యాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

22/22- కార్మికులకు, ఉద్యోగులకు బకాయిపడిన జీతాలు వెంటనే విడుదల చెయ్యాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

23/23- రిటైర్ అయిన కార్మిక, ఉద్యోగులకు రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి యం.డి. కరీమున్నీసా, 54వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

24/24- 54వ డివిజన్‌లోని కూరగాయల మార్కెట్ రేకుల షెడ్డులో వున్నందున వర్షా కాలంలో ఇబ్బంది ఏర్పడుచున్నది. సదరు మార్కెట్ రైతు బజార్‌లో బిల్డింగ్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది.

25/25- సింగ్‌నగర్, పాయకాపురం ప్రాంతంలో వున్న చెత్త డంపింగ్ యార్డును తొలగించాలని ప్రతిపాదిస్తున్నాను. ఈ ప్రాంతాల ప్రజలు ప్రతి రోజు దుర్గంధంతో బాధపడుచున్నారు. కొన్ని సందర్భాలలో చెత్తను తగులబెట్టడం వలన పొగతో ప్రజల ఆరోగ్యం దెబ్బతినడం శ్వాసకోశ వ్యాధులు సంభవించడం జరుగుచున్నది. అందువలన చెత్త డంపింగ్ యార్డును, చెత్త ఫ్యాక్టరీని తొలగించాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

26/26- విజయవాడ నగర ప్రజలకు సరఫరా చేస్తున్న మంచినీటి వలన నగరపాలక సంస్థకు చెందిన ఆదాయం కంటే ఖర్చు అధనంగా ఉన్నదని, అలాగే నగరంలో భూగర్భ డ్రైనేజీ పథకంనకు పెట్టిన ఖర్చు నగరపాలక సంస్థకు అదనపు భారంగా ఉన్నదని భావిస్తూ నగర ప్రజలకు ప్రస్తుతం మంచినీరు సరఫరా, భూగర్భ డ్రైనేజీల ఛార్జీలు, టారిఫ్ స్లాబ్ రేట్లు మార్పు చేయటం జరిగినది. దీనివలన నగర ప్రజలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులకు గురి అవుచున్నారు.

కావున నగర ప్రజానీకానికి మరియు వ్యాపార సంస్థలకు అదనంగా పెంచి నిర్ణయించిన మంచినీటి ఛార్జీలు భూగర్భ డ్రైనేజీ ఛార్జీలు మరియు టారిఫ్ స్లాబ్ రేట్లు మార్పును వెంటనే ఉపసంహరించాలని ప్రతిపాదించడమైనది.

శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

27/27- 42వ డివిజన్ జి.ఎస్.రాజు రోడ్డు నందు జ్యోతి బాలమందిర్, జ్యోతి కాలేజి అను రెండు సంస్థలు గత 30 సం.ముల క్రితం గవర్నమెంటు ఆధ్వర్యములో ఏర్పడినవి. అవి పక్కా బిల్డింగ్‌లు, షెడ్డులుగా వున్నవి. అవి ప్రస్తుతం మూతపడిపోయి కొందరి ఆక్రమణలో వున్నవి. G.O.Ms. No.101/2006 ప్రకారం విజయవాడ కాలువ ఒడ్డున వున్న 117 ఎకరాల స్థలమును కార్పోరేషన్ వారే రక్షించవలసియున్నది. కావున ఆ స్థలమును కార్పోరేషన్ వారి ఆధీనములోనికి తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

28/28- 42వ డివిజన్‌లోని తిరుమలరావు వీధి నందు గల నిరాశ్రయుల ఆవాస గృహము పేరిట 1996వ సం.ములో కేంద్ర ప్రభుత్వ గ్రాంటుతో కట్టినాము. దాని యందు ఎవ్వరైననూ 2 రూపాయలు ఇచ్చి రోజంతయూ వుండవచ్చునని చెప్పినారు. పథకం మంచిదని ఆ రోజున కట్టినాము. కాని రాను రాను అది అసాంఘిక శక్తులకు నిలయంగా మారి కొంత మంది బ్లేడ్ బ్యాచ్ వారికి, దొంగలకు, ఇంకొన్ని రకములుగా డబ్బు సంపాదించుటకు ఉపయోగపడుచున్నది. ఇది ఇక్కడ వుండుట వలన ఈ చుట్టు ప్రక్కల ప్రజలు తీవ్ర భయ భ్రాంతులగుచున్నారు. కావున వెంటనే ఆవాస గృహము ఆపివేసి దానిని కార్పోరేషన్ అవసరాల నిమిత్తం వాడుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

29/29- J.N.N.U.R.M. క్రింద విజయవాడ నగరపాలక సంస్థకు కేంద్ర ప్రభుత్వముల నుండి, రాష్ట్ర ప్రభుత్వముల నుండి వచ్చిన డబ్బు మొత్తం, ఆ డబ్బు ఏయే పనుల నిమిత్తము వచ్చినవి. వాటిలో పూర్తి అయినవి ఎన్ని. పూర్తి కావలసినవి ఎన్ని. ఇంకనూ రావలసిన డబ్బు ఎంత. ఆ పథకము వలన కార్పోరేషన్ భరించవలసిన డబ్బు ఎంత, దానిని పూర్తి చేయుటకు కార్పోరేషన్ బాధ్యత ఎంత వరకు వున్నది. విపులంగా కౌన్సిల్ ద్వారా చర్చించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన</u>:-

30/30- అజిత్‌సింగ్ నగర్‌లో డాబా కొట్ల సెంటర్ నందు నూజివీడు వెళ్ళే రోడ్డులో రైట్ సైడ్ డ్రైయిన్ మరియు కార్పోరేషన్ వారి ODA COLONY మధ్యలో స్థలము వున్నది. ఆ స్థలములో స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి శిలా విగ్రహం సొంత ఖర్చులతో ఏర్పాటు చేయుటకు అనుమతించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

31/31- 48వ డివిజన్ పరిధిలో గత 50 సం.ముల క్రితం వేసిన UGD పైపు లైన్లు పగిలిపోయి త్రాగు నీరు కలుషితమవుతోంది. వీటిని తొలగించి కొత్త పైపు లైన్లు వేసి సమస్యను పరిష్కరించే దిశగా ప్రతిపాదించడమైనది.

32/32- డివిజన్ పరిధిలోని ఖుద్దూస్ నగర్ 3వ క్రాస్ రోడ్డు ఎత్తుపెంచి కొత్త రోడ్డు నిర్మించి ముంపు సమస్యను పరిష్కరించే దిశగా ప్రతిపాదించడమైనది.

33/33- విజయవాడ నగరపాలక సంస్థ గతంలో స్పెషల్ ఆఫీసర్ పాలనలో విధించినటువంటి అన్ని రకాల పన్నులను రద్దుచేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

34/34- 48వ డివిజన్ పరిధిలో ప్రధాన సమస్య అయినటువంటి మీసాల రాజారావు బ్రిడ్జి వద్ద వున్న అవుట్ ఫాల్ డ్రైయిన్ డైవర్షన్‌కి సంబంధించి అవసరమైన నిధులు కేటాయించి, సమస్యలు త్వరితగతిన పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

35/35- 48వ డివిజన్ పరిధిలో తొలగింపబడినటువంటి పాత రైల్వే ట్రాక్ వద్ద రహదారికి అడ్డంగా (రైల్వే) గోడను నిర్మించడం జరిగింది. ఆ గోడలు తొలగించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించే విధంగా ప్రతిపాదించడమైనది.

36/36- 48వ డివిజన్ పరిధిలో శానిటరీ సిబ్బందికి కావలసినటువంటి చెత్త రిక్షాలు, తోపుడు బళ్ళు, డంపర్ బిన్‌లు తక్షణమే ఏర్పాటుచేసి చెత్త సమస్యను పరిష్కరించే దిశగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

37/37- 26వ డివిజన్ పరిధిలోని సంజయ్ గాంధీ కాలనీలోని తొమ్మిది (9) వీధులు మరమ్మత్తులు చేయవలసి వుంది. రాత్రి వేళల్లో మరియు మంచినీటి సరఫరా సమయంలో ప్రజలు అనేక ఇబ్బందులకు గురియగుచున్నారు. ఆ వీధుల పరిధిలోని డోర్ నెంబర్లు ఈ క్రింద తెలియజేయుచున్నాను:

1. 1-4/8-1/3, 2. 1-4/8-12/1, 3. 1-4/8-14, 4. 1-4/8-20/2,
5. 1-4/3-19/2, 6. 1-4/3-22, 7. 1-4/3-23/1, 8. 1-4/3-24,
9. 1-4/3-145.

పై తెల్పిన వీధి నెంబర్లు గల రోడ్డులకు మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

38/38- 26వ డివిజన్ పరిధిలోని ముఖ్య వీధులలోని కల్వర్టులు లేకపోవుట వలన అనేక ఇబ్బందులు పడుతున్నారు మరియు వర్షా కాలం ప్రభావంతో మురుగు నీరు రోడ్లు మరియు ఇళ్ళలోకి ప్రవేశించుట వలన ప్రజలు అనేక ఇబ్బందులు మరియు వ్యాధులకు గురౌతున్నారు.

ముఖ్యముగా అండమాని బ్రహ్మయ్య వీధి, పార్ధసారధి రోడ్డు, ఆంజనేయ స్వామి గుడి రోడ్డు, సంజయ్ గాంధీ కాలనీ రోడ్లు ఇబ్బందులకు గురౌతున్నాయి. కావున సదరు రోడ్డులకు కల్వర్టుల ఏర్పాటు అనగా నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

39/39- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో ప్రస్తుతమున్న బిల్డింగ్ రూల్స్ వలన ప్రజలు తీవ్ర యిబ్బందులుపడుతున్నారు. కావున యీ దిగువ ప్రతిపాదన చేయుచున్నాను:

300 చ.మీటర్ల స్థలము, 10 మీటర్ల ఎత్తు వరకు గల భవనములకు గ్రౌండ్ ఫ్లోర్ (GF) నుండి సెకండ్ ఫ్లోర్ (2F) - ఎటువంటి మార్టిగేజ్ లేకుండా భవనములకు అనుమతులిచ్చే విధంగా రూల్స్ సవరణ చేయుటకు మరియు సదరు భవనములకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్స్ యిచ్చిన మీదటనే పన్ను విధింపు జరిగే విధంగా

40/40- ధిక్‌లీ బిల్టప్ ఏరియా / స్లమ్స్ / కొండ పరివాహక ప్రాంతాలలోని ప్రజలు 30 అడుగుల రోడ్డు నిబంధన వలన పేద, మధ్య తరగతి ప్రజలు అనుమతులు పొందలేక తీవ్ర యిబ్బందులను ఎదుర్కొనుచున్నారు. కావున, పై ప్రాంతాలకు ఈ నిబంధనను 6 అడుగులకు సవరించవలెనని ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

41/41- విజయవాడ నగర ప్రజలకు మంచినీరు సప్లయి చేయుట, మురుగు నీరు సక్రమంగా పోవునట్లు చేయవలసిన బాధ్యత నగరపాలక సంస్థపై ఉన్నది. నగర ప్రజానీకానికి సప్లయి చేయు మంచినీటి సరఫరాకి అగు ఖర్చు ఆదాయం కన్నా అధికంగా ఉన్నదని కారణంగా విజయవాడ నగర ప్రజానీకంపై మరియు వ్యాపార వర్గాలపై అదనపు భారం విధిస్తూ మంచినీటి కుళాయి ఛార్జీ, భూగర్భ డ్రైనేజి కనెక్షన్ ఛార్జీలు మరియు టారిఫ్ స్లాబు రేట్లు మార్పు చేయుట వలన నగర ప్రజానీకం, మధ్య తరగతి వర్గాలు మరియు వ్యాపారస్తులు తీవ్ర ఆర్ధిక ఇబ్బందులకి గురిఅవుచున్నారు.

కావున, నగరపాలక సంస్థ 2013 ఏప్రియల్ నుండి మంచినీటి కుళాయి ఛార్జీ, భూగర్భ డ్రైనేజీ కనెక్షన్ ఛార్జీలు మరియు టారిఫ్ స్లాబ్ రేట్లు విధానంలో చేసిన మార్పులను వెంటనే ఉపసంహరించి నగర ప్రజలపై, వ్యాపార వర్గాలపై విధించిన అదనపు భారం పూర్తిగా రద్దుపరచుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

42/42- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజోపయోగ పథకాలు అనగా ప్రజా పంపిణీ వ్యవస్థ, వృద్దాప్య వికలాంగుల, వితంతు తదితర పెన్షన్లు ఎస్టీ, ఎస్సీ మైనార్టీల ఉపకార వేతనాలు, ఉపాధి హామీ పథకం వంటి సంక్షేమ పథకాలు లబ్దిదారులకి చేర్చుటకు ఆధార్ కార్డుని అనుసంధానం చేస్తూ లబ్దిదారుల గుర్తింపు చేయుట జరుగుచున్నది. విజయవాడ నగరంలో ఇప్పటికీ ఆధార్ కార్డులేని నగర ప్రజలు 30 - 40% మంది ఉన్నందున అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఇబ్బందులు ఏర్పడుచున్నవి. కావున విజయవాడ నగరంలో వున్న మూడు అసెంబ్లీ నియోజక వర్గాలకి ఒక్కొక్క నియోజక వర్గానికి ఒక ప్రాంతం చొప్పున మూడు ప్రాంతాలలో ఆధార్ నమోదు రిజిస్ట్రేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

43/43- రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో డ్వాక్వా, పొదుపు సంఘాల మహిళలకు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలను పూర్తిగా మాఫీ చేస్తామని, యిచ్చిన హామీలను నగరంలో వున్న డ్వాక్వా, పొదుపు సంఘాల మహిళలకు సంబంధించిన బ్యాంకు రుణాలను వెంటనే మాఫీచేసి ఎన్నికల వాగ్దానంను అమలు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది. మరియు రుణాలు తీర్చి వేసిన డ్వాక్వా పొదుపు సంఘాలకు కొత్త రుణాలను వెంటనే మంజూరు చేయించవలసినదిగా కోరుచున్నాను.

44/44- విజయవాడ నగరపాలక సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన గ్రాంటులు, వివిధ బకాయిలను మరియు J.N.N.U.R.M. బకాయిలు వెంటనే విడుదలచేసి నగరపాలక సంస్థ ఆర్థిక పరిస్థితికి ఏర్పడిన యిబ్బందులను పరిష్కరించవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

45/45- నగరంలో వృద్ధాప్య, వితంతువు, వికలాంగుల పింఛన్లు పంపిణీలో జరుగుతున్న యిబ్బందులు పరిష్కరించుటకు ఈ క్రింది అంశములను ప్రతిపాదించటమైనది.

1. ప్రతి నెల 1వ తేది నుండి 7వ తేది వరకు పింఛన్లు పంపిణీ చెయ్యాలి.
2. పింఛన్లు సంఖ్య ఎక్కువ వున్న చోట్ల అదనంగా పంపిణీ కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి.
3. పింఛన్లు పంపిణీలో జరుగుతున్న అవకతవకలు, అవినీతిని అరికట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

46/46- నగరంలో దీపం పథకం కొరకు దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి గ్యాస్ కనెక్షన్‌లు మంజూరు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

47/47- నగరంలో వర్షాకాలం నందు ప్రబలే అందు వ్యాధులు నివారణ చర్యలు దోమల నివారణకు ముందస్తు చర్యలు చేపట్టాలి మరియు పారిశుద్ధ్యం మెరుగుపర్చాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

48/48- నగరంలో వృద్ధులు, వితంతువులు, వికలాంగులు అర్హులైన వేలాది మంది పింఛన్లు కోరుతూ పలుమార్లు దరఖాస్తులు చేసియున్నారు. అయినప్పటికీ పింఛన్లు మంజూరు కాలేదు. కావున వెంటనే అర్హులైన వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు పింఛన్లు మంజూరు చేయవలసినదిగా కోరుతున్నాను.

ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులకు రూ.1500/-లు పింఛను పెంపుదల చేస్తామని హామి యిచ్చినా, ప్రస్తుతం హామీని అమలుకు 80% వికలాంగుల అర్హత ఉండాలని ప్రకటించటంతో అత్యధిక వికలాంగులు రూ.1500/-లు పింఛనుకు దూరం అవుతున్నారు. కావున 80% వికలాంగుల శాతం దాటిన వారికి రూ.2000/-లు పింఛన్లు పెంపుదల చేసి, 80% లోపుగా వున్న వారికి రూ.1500/-లు చొప్పున పింఛన్లు యివ్వగలరని కోరుతూ ప్రతిపాదించటమైనది.

49/49- రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థలు, మున్సిపాలిటీ, మున్సిపల్ కార్పోరేషన్ తదితర సంస్థలలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికుల వేతనాలు సవరించుటకు రాష్ట్ర ప్రభుత్వం నియమించిన 10వ వేతన సవరణ సంఘం చేసిన సిఫార్సులు పరిశీలించి జులై, 2013 నుండి అమలుపరచుటకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

50/50- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగ, కార్మికుల వేతనాలు 010 పద్దు ద్వారా చెల్లించుటకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కాకు మల్లికార్జునయాదవ్, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

51/51- గులాభితోట రైవస్ కాలువ ప్రక్కన ఇళ్ళు తొలగించి జక్కంపూడికి తరలించుట జరిగినది. ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా పిచ్చిచెట్లు మొలిచి, చెత్తా చెదారం వేయుట వలన ఆ ప్రాంతమంతా విష పురుగులు, పందులు, రాత్రి వేళలలో ఆకతాయిల వలన అసాంఘిక కార్యక్రమాలకు నిలయంగా మారింది. దీనిని వెంటనే సుభ్రంచేసి వాకింగ్ ట్రాక్ వేయుట వలన సుభ్రంగా వుండటంతోపాటు ఆక్రమణలకు గురికాకుండా వుంటుందని దీనిని సుభ్రంజేసి సుందరీకరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

52/52- నగరంలో G + 1 బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్స్ పర్మిషన్ ఇచ్చుట వలన స్థలాభావం వలన అధికారులను ప్రలోభపెట్టి లేక అనధికారికంగా అక్రమ నిర్మాణాలకు అవకాశం కలుగుచున్నది. దీనిని నివారించుచూ అందరికీ అందుబాటులో వుండే విధంగా 500 చ.గజాల వరకు మార్ట్‌గేజ్ లేకుండా పర్మిషన్ ఇవ్వటం వలన కార్పోరేషన్‌కు మరింత ఆదాయంతోపాటు అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేసినవారముఅవుతాము మరియు నిర్మించిన నిర్మాణాలను క్రమబద్దీకరించుట వలన మరింత ఆదాయం వచ్చే అవకాశం ఉన్నందున ప్రభుత్వము నుండి అనుమతులు వచ్చే విధంగా ప్రతిపాదనలు పంపి పర్మిషన్ G+2 విత్ పర్మిషన్ వితౌట్ మార్ట్‌గేజ్ సిస్టమ్ ప్రవేశపెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

53/53- గౌరవనీయులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా నగరంలోని మహిళా స్వయం సహాయక సంఘాలు బ్యాంకుల వారికి చెల్లించవలసినటువంటి ఋణాల సొమ్మును చెల్లించే విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి వీరమాచనేని లలిత, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

54/54- 19వ డివిజన్‌లోని కొన్ని ప్రాంతాలలో త్రాగు నీరు సరిగా రాక నివసించువారు ఇబ్బంది పడుచున్నారు. బ్రహ్మానంద రెడ్డి నగర్, నిమ్మతోట సెంటర్ కొంటపైన, కడియాల వారి వీధి, అంబేద్కర్ కాలనీ (ఎత్తుమీద) సరిగా నీరురాదు. వచ్చినా రెండు మూడు రోజులకు ఒకసారి అర్థరాత్రి వేళల్లో వదులుతున్నారు. కావున ఈ సమస్యను పరిశీలించి త్వరగా వారికి మంచినీటి సదుపాయం కలిగించవలసినదిగా కోరుచున్నాను.

55/55- నగరపాలక సంస్థ పరిధిలో డ్వాక్వా గ్రూపులలో అవకతవకలు జరుగుతున్నాయి. వాటిని సరిచేసి సమైక్యలను త్వరితంగా ఏర్పాటు చేయాలని కోరుచున్నాను.

56/56- 19వ డివిజన్‌లోని అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వలన చాలా ఇబ్బందిగా వుంది. డ్రైన్ బ్లాక్ అయిన తర్వాత సిబ్బంది వచ్చి క్లీన్ చేసినా మరుసటి రోజుగాని ఆ తరువాత గాని మరలా సిల్టు అడ్డుపడి బ్లాక్ అవుతున్నాయి. కొన్నిచోట్ల లైనులు సరిగా లేవు. వి.యం.సి. కాలనీ, అంబేద్కర్ కాలనీ రోడ్డు, బహ్మానంద రెడ్డి నగర్, గాంధీ బొమ్మల సెంటర్, చలమల వారి వీధి నందు ఈ సమస్య బాగా వున్నది. త్వరితంగా పరిష్కరించాలని కోరుచున్నాను.

57/57- 19వ డివిజన్‌లోని సిమ్మతోట సెంటర్ కొండ ప్రాంతములో 1వ లైను నుండి 7వ లైను వరకు పైకి ఎక్కి దిగే మెట్ల మార్గాలు పగిలి, మెట్లు జారిపోయి ఎక్కి దిగే వారికి చాలా ఇబ్బందిగా వుంది. వీటి వలన చాలా మంది పనులకు వెళ్ళు వారు, స్కూలులకు వెళ్ళు పిల్లలు పడి గాయాలపాలు అవుతున్నారు. కావున, మెట్లు రిపేరులు త్వరగా చేయించవలసినదిగా కోరుచున్నాను.

<u>శ్రీ గోగుల వెంకట రమణా రావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన</u>:-

58/58- పెంచిన మంచినీటి ఛార్జీలను పున: సమీక్ష చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన</u>:-

59/59- విజయవాడ నగరమునందు ఎక్కువ మంది ప్రజలు 100 చ.గజముల నుండి 300 చ.గ.లలోపు వారు ఎక్కువగా యున్నారు. వారు ఇళ్ళు కట్టుకొనుటకు G.O.Ms.No.168 మరియు సెట్ బ్యాక్‌ల వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. వాటిలో కొంత మార్పులు చేయవలసినదిగా మరియు మార్ట్‌గేజ్‌ని కూడా 500 చ.గ.లకు మార్పు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వమును కోరుచూ అనుమతులు యిప్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ పల్లెం రవి కుమార్, 22వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

60/60- ప్రత్యేకాధికారి పాలనలో విధించినటువంటి పన్నులను (30-9-2010 నుండి 31-5-2014 మధ్య) తీసివేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

61/61- డివిజన్‌లోని ప్రతి వీధి నందు అండర్ గ్రౌండు మ్యాన్ హోల్స్ పొంది రోడ్లన్నీ జలమయమవుతున్నందున తక్షణం యు.జి.డి. లైన్లలో ఉన్న సిల్టును తొలగించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

62/62- విజయవాడ నగరములోని కర్మల భవనములను వి.యం.సి. వారి అజమాయిషీలో ఉండే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

63/63- డివిజన్‌లోని రిజిస్ట్రేషన్‌లేని గృహముల వారి అందరికీ ఇంటి పన్నులు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

64/64- యు.జి.డి. కొరకు త్రవ్వినటువంటి రోడ్ల నందు రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

65/65- డివిజన్‌లో రాణిగారి తోట వద్ద శాంక్షన్ చేయబడిన కమ్యూనిటీ హాలు నిర్మాణం త్వరితగతిన చేపట్టాలని ప్రతిపాదించడమైనది.

66/66- కృష్ణా నది వరద బాధితులకు రణదీవ్ నగర్ గృహవాసుల రక్షణ కొరకు రక్షణ గోడ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

67/67- రణదీవ్ నగర్ గృహవాసులకు మంచినీటి సౌకర్యము కొరకు వాటర్ లైన్లువేసి ప్రతి గృహమునకు మంచినీరు అందించే విధంగా తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ కావటి దామోదర రావు, 15వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

68/68- విజయవాడ ప్రజలపై స్పెషల్ ఆఫీసర్ పాలనలో వేసినటువంటి అన్ని రకముల పన్నులను తీసివేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

69/69- డివిజన్‌లో అండర్ గ్రౌండు డ్రైనేజి కొరకు త్రవ్విన రోడ్ల నందు సి.సి. రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

70/70- తారక రామా నగర్ వాసులకు ఇంటి పన్నులు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

71/71- తారక రామా నగర్ గృహ వాసులకు మంచినీటి సౌకర్యము కొరకు పైపు లైన్లువేసి ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యము కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

72/72- కృష్ణా నదికి వరదలు వచ్చినప్పుడు వరద ముంపు గురి కాకుండా తారక రామానగర్ వాసుల వరద రక్షణ కొరకు రక్షణ గోడ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

73/73- డివిజన్‌లోని యు.జి.డి. మ్యాన్ హోల్స్ నుంచి ప్రతి రోజు మురుగునీరు పొంగి ప్రవహించడం వలన రోడ్లన్నీ మురుగు నీటితో నిండి గృహములలోకూడ చేరుతున్నందున తక్షణం తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు, 46వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

74/74- అజిత్‌సింగ్ నగర్‌లోని వివేకానంద సెంటినరీ పాఠశాలలో ప్రస్తుతం 1400 మంది అతి నిరుపేద విద్యార్థులు చదువుచున్నారు. ఇది మన కార్పోరేషన్ వారి స్థలం 6,376 చ.గ.లలో నడుపబడుచున్నది. 2011 సం.ము వరకు లీజు అద్దెగా రూ.7,111/-లుగా చెల్లించియున్నారు. 2011 నుండి రూ.7,111/-లుగా అద్దెపై 33 1/3% అద్దెను పెంపుదల చేసి లీజును నిర్ణయించినట్లయితే వెంటనే చెల్లింపుచేసి సదరు నిరుపేద బాల బాలికలు మరియు దాతలు, పూర్వ విద్యార్థుల సహాయంతో నడుపబడుచున్న ఈ పాఠశాలకు సహాయం చేయవలసినదిగా ప్రతిపాదన.

75/75- పాయకాపురంలోని శ్రీ శారద విద్యాలయ స్కూల్ స్థలం కూడా కార్పోరేషన్ వారే ఉచితంగా లీజు లేకుండా ఇచ్చిన స్థలంలో గత 28 సం.ములుగా పేద విద్యార్థులతో ఉచిత విద్యను అందించబడుచున్నది. 2006 నుంచి నామమాత్రపు లీజు అద్దెను నిర్ణయించి పేద బాలికలకు ఉచిత విద్యను అందించే సదావకాశాన్ని ఇప్పించవలసినదిగా ప్రతిపాదన. ప్రస్తుత మున్సిపల్ కమీషనర్ గారు స్వయంగా రెండు పాఠశాలలను పరిశీలించినారు. అధికారులతో సమీక్షించినారు.

76/76- 46వ డివిజన్‌లో శ్రీనగర్ "0" లైన్‌లో త్రాగు నీటిలో డ్రైనేజి వాటరు కలుషితం అవుతుంది. దానివలన అచ్చటి నివాసులు అనారోగ్యంపాలుఅవడం జరుగుతుంది. అందువలన కొత్త డ్రైనేజీ పైపు లైను మరియు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

77/77- ముత్యాలంపాడు వానపాల వారి వీధునందు త్రాగు నీటిలో డ్రైనేజి వాటరు కలుషితం అవడం వలన నీరు రంగుమారిపోయి పై విధంగా ప్రజలకు అనారోగ్యంపాలు అవడం జరుగుతుంది. ఈ పైపు లైను 30 సం.ముల క్రితం వేయడం వలన ఈ విధంగా జరుగుతుంది. గతంలో కూడా చాలాసార్లు ఈ వీధిలో కొత్త వాటర్ పైపు లైను వేయాలని ప్రతిపాదనలు చేయడం జరిగింది. అందువల్ల ఈ సమస్యను పరిష్కార నిమిత్తం వానపాల వారి వీధిలో క్రొత్త వాటర్ పైపు లైన్ వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

78/78- ముత్యాలంపాడు కాల్వ గట్టు కర్మల భవనం ప్రక్కన కొద్ది స్థలంలో వర్మి కంపోస్టు కేంద్రం నడుపటమైనది. గత 5 సం.ములుగాను ఇప్పుడు ఆ స్థలం నిరుపయోగంగా యున్నది. దానిలో ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా " మినరల్ వాటర్ ప్లాంట్ " ను నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది. ఈ మినరల్ వాటర్ ప్లాంట్‌కు అయ్యే ఖర్చును దాతల సహకారంతో పూర్తి బాధ్యత తీసుకొని నిర్మించగలవాడను అందువలన అక్కడ మినరల్ వాటర్ ప్లాంట్‌ను నిర్మించుటకు అనుమతి ఇవ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ మద్దా శివశంకర్, 16వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు</u>:-

79/79- స్పెషల్ ఆఫీసర్ పాలనలో విధించినటువంటి అన్ని రకముల నీటి పన్నులను తీసివేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

80/80- ప్రతి నెల వి.యం.సి. వారు ఇచ్చేటటువంటి వృద్ధులు, వితంతు వికలాంగ, అభయ హస్తం పెన్షన్‌లను సక్రమంగా అందేటట్లు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

81/81- స్వయం సహాయక మహిళలకు ఇచ్చేటటువంటి రుణాల సమయంలో అధిక మొత్తం వసూళ్ళను అరికట్టే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

82/82- డివిజన్‌లోని ప్రతి వీధిలోని మ్యాన్ హోల్స్ పొంగి ప్రవహిస్తున్నందున మ్యాన్ హోల్స్ పొంగకుండా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

83/83- డివిజన్‌లోని ప్రతి వీధిలోని వీధి లైటు వెలిగే విధంగా తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

84/84- యు.జి.డి. పూర్తిచేసినటువంటి రోడ్లనందు తక్షణం సి.సి. రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

85/85- తారక రామా నగర్ గృహముల వారికి కృష్ణా నది వరదల బారి నుండి రక్షణకు రక్షణ గోడ నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

86/86- డివిజన్‌లో గ్రంధాలయంలోకి రోజువారి న్యూస్ పేపర్లు వచ్చే విధంగా చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

87/87- తారక రామానగర్ గృహముల వారికి ఇంటి పన్నులు వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

88/88- తారక రామా నగర్ గృహముల వారికి మంచినీటి సౌకర్యము కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి బత్తిపాటి సంధ్యా రాణి, 29వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

89/89- 29వ డివిజన్ యద్దనపూడి వారి వీధి చివర ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర మురుగుకాలవ మీద చప్టా రోడ్డు కన్నా క్రిందకు ఉన్నది. ఈ కాలువ కుమ్మరిపాలెం నుండి కబేళా వరకు వెళ్ళుచున్నది. ఈ కాలువలోని మురుగనీరు నిరంతరాయముగా చాలా ఎక్కువగా ప్రవహించుచున్నది. వర్షము వచ్చినప్పుడే కాకుండా, మామూలు రోజులలో కూడా మురుగు కాల్వలలోని నీరు మరియు చెత్త, చప్టా దగ్గర ఆగి నీరు వెనక్కి వచ్చి ప్రక్కన వున్న వీధులలోకి అనగా యద్దనపూడి వారి వీధి, మువ్వలవారి వీధి, యలమందయ్య వీధిలలోని రోడ్లమీదకు వచ్చి రోడ్లు మునిగిపోవుచ్నువి. ఈ వర్షపు నీరు మరియు ముగురునీరు బయటకు పోవుటకు అవకాశములేక ఇండ్ల ముందు రోడ్లపై నీరు నిల్వవుండుట వలన విపరీతమైన దుర్వాసనలతో రోడ్లపై నడచి వెళ్ళు పిల్లలు, వృద్దులు, మహిళలు, పాదచారులు ఇబ్బందులకు గురియగుచున్నారు. అంతే కాకుండా వాకిళ్ళ ముందు నీరు నిల్వ వుండుట వలన ఇంటిలోని పిల్లలను స్కూలుకు కూడా పంపించుటకు చాలా ఇబ్బందికరంగా ఉంటున్నది. ఇండ్లలో వాడుకొను నీరు బయటకుపోవుటకు అవకాశం లేదు. ఈ వీధిలో రెండు విద్యా సంస్థలు, ఒక దేవాలయము ఉన్నది. అందువలన భక్తులు, విద్యార్థులు ఈ మూడు ప్రాంతములలో నివశించే స్థానికులు తీవ్ర యిబ్బందులకు గురి అగుటయేకాక అంటురోగములు, విషజ్వరాల బారినపడుతున్నారు.

సదరు విషయముపై పరిశీలన చేయించి ముగురు కాలువ మీద వున్న కల్వర్టును ఎత్తును పెంచి పై తెల్పిన ముడు ప్రాంతాలలో నివసించు ప్రజల యిబ్బందులను తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

90/90- 29వ డివిజన్ నందు ఊర్మిళా సుబ్బారావు నగర్ నందు కళ్యాణ మండపం పనులు నిర్మాణ దశలో ఆగిపోయినవి. ఈ కళ్యాణ మండపం లేకపోవుట వలన స్థానిక ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున, మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో ఉండుట కొరకు త్వరితంగా పూర్తిచేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

91/91- 29వ డివిజన్‌లోని ఊర్మిళ సుబ్బారావు నగర్ నందు గల వి.యం.సి. పార్కు అధ్వాన్న పరిస్థితిలో వున్నది. ప్రతి రోజు సాయంత్రం పూట అల్లరి మూకలు, పేకాటరాయిళ్ళు, త్రాగుబోతులు పార్కులో చేరి, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుచున్నారు. కావున పార్కును బాగుపరచి, వాల్‌ను ఎత్తుపెంచి పార్కుకు వాచ్‌మెన్‌ను నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

92/92- 29వ డివిజన్ నందు గల లేబర్ కాలనీ నందు గల ప్రసూతి హాస్పిటల్‌లో సరైన వసతులులేక,పేషెంటులు చాలా ఇబ్బందిపడుచున్నారు. డాక్టర్ గారు ఒకరు కావడము వలన రోగులకు చాలా ఇబ్బందికరముగా మారినది. కావున 2వ డ్యూటీ డాక్టర్‌ను ఏర్పరచి, మందులు సమకూర్చి, రోగులకు మెరుగైన సేవలు అందించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

93/93- 29వ డివిజన్ నందు గల సితార సెంటర్ నందు కొండ పైభాగమునకు వెళ్ళే ఇళ్ళు కలిగిన వారికి మెట్లు లేక ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. వారికి మెట్లు మరియు సైడు కాల్వలు నిర్మించి స్థానిక ప్రజలకు మెరుగైన సేవలు అందించవలసినదిగాను, మెట్లు రిపేరు కూడా చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

94/94- 24వ డివిజన్ నందు అండర్ గ్రౌండు డ్రైనేజీ వ్యవస్థ అస్థ వ్యస్థంగా వున్నది. దానిని పరిశీలించి వెంటనే అండర్ గ్రౌండు వ్యవస్థను పునర్ పరిశీలించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

95/95- 24వ డివిజన్ నందు గల భ్రమరాంబపురం నందు గల స్వర్గపురి యొక్క పొగ గొట్టంలో నుండి వచ్చు డస్ట్ వలన చుట్టు ప్రక్కల ఉన్న అర కిలోమీటర్ వరకు గల గృహములకు డస్ట్ పడుచున్నందున ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. కావున దీని నిమిత్తం శాశ్వత పరిష్కారం తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

96/96- 24వ డివిజన్ నందు గల దోబిఖానా పూర్తిగా ద్వంసమై నిరుపయోగ స్థితిలో వున్నది. కావున దోబిఖానాను పరిశీలించి మరమ్మత్తులు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ షేక్ ఆసిఫ్, 40వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

97/97- 40వ డివిజన్ నందు గల మహాలక్ష్మి దేవాలయం వీధి, గౌస్ మొహిద్దీన్ వీధి, ఇబ్రహీం వీధి, ఉమర్ అలీషా వీధి రోడ్లు చాలా పల్లంగా ఉండుట వలన చిన్నపాటి వర్షానికి రోడ్డు నిండా నీరు నిలుపుదల అగుచున్నది. ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. వర్షపు నీరు కూడ త్వరగా డ్రైనులోనికి వెళ్ళడం లేదు, డ్రైనేజి వ్యవస్థ కూడా బాగా లేదు. కావున పై తెలిపిన రోడ్డు సిమెంట్ రోడ్డుగా నిర్మించవలసినదిగాను, హమీద్ వీధి లోపల అండర్ గ్రౌండు డ్రైనేజి కొరకు త్రవ్విన గోతులను పూడ్చలేదు. కావున పూడ్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

98/98- 40వ డివిజన్ నందు గల కృష్ణవేణి కాంప్లెక్స్ వెనుక భాగములో గల మస్తాన్ వీధి, అబ్దుల్ రజాక్ వీధి, గౌస్ మొహిద్దీన్ వీధుల మూల భాగములలో డ్రైన్‌లో నీరు ప్రవాహమునకు కేబుల్ వైర్లు, వాటర్ లైన్లు, డ్రైనేజి పైపులు అడ్డుగా ఉన్నందున డ్రైనేజీలో వచ్చు చెత్త పూర్తిగా అడ్డుగా నిలచి నీరు రోడ్లుపై పారుచున్నందున ప్రజలు చాలా ఇబ్బందిపడుచున్నారు. కావున తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

99/99- 40వ డివిజన్ నందు డివిజన్‌లో డస్ట్ బిన్‌లు, చెత్తను తీసుకొని వెళ్ళుటకు రిక్షాలు, తోపుడు బండ్లు, కాలువలు తీయాడానికి తగిన పరికరములు మరియు మగ సిబ్బంది కొరతగా వున్నారు. కావున పరిశీలించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ప్రస్తుతము డివిజన్‌లో ఇన్‌ఛార్జి ఇన్స్పెక్టరు ఉన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

100/100- విజయవాడ నగరపాలక సంస్థలో స్పెషల్ ఆఫీసర్ పరిపాలనలో విధించినటువంటి వాటర్ ట్యాక్స్ మరియు అన్ని రకముల పన్నులను రద్దు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ, 35వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

101/101- పెరిగిన నీటి పన్ను ఛార్జీలను తక్షణమే ఉపసంహరించుకోవాలి.

102/102- 35వ డివిజన్ ఎక్కువగా కొండ ప్రాంతంపై ఉన్నది. వర్షా కాలంలో అధిక వర్షాలు పడినప్పుడు కొండపై నుండి రాళ్లు దొర్లి ప్రజల నివాసంపై నడపంవల్ల ప్రాణ నష్టం జరుగుతుంది. కావున దీనికి శాశ్వత పరిష్కారంగా ఆ ప్రాంతంలో రిటర్నింగ్ వాలు నిర్మించవలసినదిగా కోరుతున్నాను.

103/103- కుంగిపోయిన రోడ్లను, అండర్ గ్రౌండ్ డ్రైనేజి (యు.జి.డి.) పనులు నిమిత్తం త్రవ్విన రోడ్లను పునర్మించవలసినదిగా కోరుతున్నాను.

104/104- డివిజన్ అంతటా కాలువలు పాడై నీరు సరిగా పారక నివాస ప్రాంతంలోనికి వెళ్ళుతున్నాయి. కావున, డివిజన్‌లోని కాలువలు అన్నిటినీ మరమ్మత్తులు చేయవలసినదిగా కోరుతున్నాను.

105/105- తుప్పుపట్టిన కరెంటు స్థంభాల స్థానంలో కొత్త వాటిని నిర్మించవలసినదిగా కోరుతూ అవసరమైన మరమ్మత్తులు చేయవలసి వున్నది. మరియు వెలగని వీధి దీపాల స్థానంలో త్వరితగతిన కొత్త దీపాలను వేయించవలసినదిగా కోరుతున్నాను.

106/106- కొండ ప్రాంతాల్లో మెట్లు లేనిచోట మెట్లు మార్గం ఏర్పాటు చేయుట, పాడైపోయిన మెట్లను మరమ్మత్తులు చేయవలసినదిగా కోరుతున్నాను.

107/107- ఫ్రైజర్ పేటలో నిర్మించిన వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా పడియున్నది. దానికి మరమ్మత్తులు చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవలసినదిగా కోరుతున్నాను.

108/108- వీధి కుళాయిలు కొత్త వాటిని ఏర్పాటు చేయవలసినదిగా కోరుతున్నాను. కొండ చివరి భాగంలో వున్న ప్రజలకు నీరు సరిగా అందటం లేదు. మరియు నీరు అందించే సమయం సరిపోవటం లేదు, ప్రజలకు నీరు అందుబాటులో ఉంచవలసినదిగా కోరుతున్నాను.

శ్రీమతి షేక్ బీజాన్‌బీ, 36వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

109/109- 36వ డివిజన్‌లో పారిశుధ్య సమస్య చాలా తీవ్రంగా వున్నది. ముఖ్యంగా డివిజన్ పరిధిలోని నైజాం గేటు వద్ద అవుట్ ఫాల్ డ్రైన్ సమస్య చాలా తీవ్రంగా వున్నది. 40వ డివిజన్ మరియు 36వ డివిజన్ పరిధిలోని మురుగునీరు మొత్తం ఈ నైజాం గేటు అవుట్ ఫాల్ డ్రైనేజి గుండా ప్రవహించి బుడమేరు కాలువలో కలువవలసి వున్నది. ప్రధాన రైల్వే పట్టాల క్రింద వున్న ఈ అవుట్ ఫాల్ కాలువ గడచిన మూడు దశాబ్దాలుపైగా క్రమేణా సిల్టుతో పేరుకుపోయి నేడు పూర్తి స్థాయిలో మూసుకుపోయి వున్నది. దీని వలన మూడు డివిజన్‌ల పరిధిలోని మురుగు నీరు మొత్తం వెనక్కి రివర్స్ అవుతూ వించిపేటలోని ప్రధాన వీధులు ప్రతి రోజు ఎక్కడో ఒకచోట మురుగునీరు ముంపునకు గురి అగుచున్నది. ముఖ్యంగా గౌస్ మొహిద్దీన్ వీధి, అబ్దుల్ రజాక్ వీధి, కట్టావారి వీధి, కొప్పుల వారి వీధులు ఈ మురుగు నీటి సమస్యలతో సతమత మౌతున్నాయి. ఎప్పుడైన కొద్దిసేపు చిన్నపాటి వర్షంవస్తే అవుట్ ఫాల్ డ్రైన్ గుండా నీరుపారే మార్గం లేక వించిపేటలోని వీధులు మొత్తం మురుగు నీటి ముంపునకు గురి అవుతున్నాయి. దీని వలన జన జీవనం అస్తవ్యస్థం అవటమే కాకుండా స్థానికుల వాహనాలు మరియు విలువైన సామానులు పాడుఅవుతున్నాయి.

అంతేకాకుండా నీరు క్రమముగా తగ్గినాక మురుగునీటి సిల్టు కారణంగా దోమలు వృద్ధిచెంది ఇక్కడి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. కావున వించిపేట పరిసర ప్రాంతాల వారు ప్రధాన సమస్య అయిన నైజాం గేటు అవుట్‌ఫాల్ డ్రైన్ సమస్య పరిష్కారానికి తప్పక గట్టి ప్రయత్నం చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అలాగే ఇక్కడి పారిశుద్ధ్య సమస్యకు మరో ప్రధాన కారణం ఈ డివిజన్‌కు పూర్తి స్థాయిలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ లేకపోవటం, తాత్కాలికంగా వున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ తాను మూడు డివిజన్‌లు చూస్తున్నందున మిగతావి కమర్షియల్ ప్రాంతాలు అయినందున వాటి మీద దృష్టిపెడుతూ ఈ డివిజన్‌ను పూర్తిగా విస్మరించుచున్నారు. దీని వలన ఇక్కడ పారిశుద్ధ్య సిబ్బంది తమ విధులు సక్రమముగా నిర్వర్తించక పరిస్థితి అద్వాన్నంగా వున్నది. కావున ఈ డివిజన్‌కు అతి త్వరలో సమర్థుడైన పూర్తిస్థాయి శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను నియమించవలసినదిగా కోరుతున్నాను. అలాగే గతంలో మా ప్రాంతంలో యు.జి.డి. పనులు నిమిత్తం రోడ్లు త్రవ్వడం జరిగినది. కాని పనులు పూర్తి అయిన తరువాత వాటిని కొన్ని చోట్ల అస్తవ్యస్తంగా మరికొన్ని చోట్ల అసంపూర్తిగా పూడ్చటం జరిగింది. దీని వలన డివిజన్‌లోని ప్రధాన వీధులలో మ్యాన్ హోల్స్ రోడ్డు మట్టానికి బాగా ఎత్తులో ఉన్నాయి. దీని వలన నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. అలాగే మరికొన్ని చోట్ల సరిగ్గా పూడ్చనివి, కొన్ని అయితే ధ్వంసం అయిన రోడ్లు మరికొన్ని, దీనివలన చాలా వీధులు గోతుల మయంగా వున్నాయి.

కావున, ఈ డివిజన్‌లో తక్షణమే మ్యాన్ హోల్స్ ఎత్తు తగ్గించాలని అలాగే ధ్వంసం అయిన రోడ్లకు మరమ్మత్తులు చేయాలని, అలాగే ప్రధాన రోడ్డు మట్టానికి దిగువున వుండి నిత్యం మురుగునీటి ముంపునకు గురి అవుతున్న గౌస్ మొహిద్దీన్ వీధి, అబ్దుల్ రజాక్ వీధి, కట్టావారి వీధి, కొప్పుల వారి వీధులలో సి.సి. రోడ్డు నిర్మాణము చేయాలని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. ఇదే సందర్భములో డివిజన్ పరిధిలోని కొండ ప్రాంతంలోని పాడైపోయిన మెట్లు నిర్మాణము చేయాలని, అస్తవ్యస్తంగా వున్న సైడ్ కాలువలను నిర్మాణం చేయాలని, ఫోర్‌మెన్ బంగ్లా కొండపైన రిటైనింగ్ వాల్ నిర్మాణం చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

110/110- ఇదే సందర్భములో వించిపేటలో కొండ పైభాగమున గల సుమారు 15 సం.ముల క్రితం నిర్మాణం జరిగిన కమ్యూనిటీ హాలు నేడు శిథిలావస్థలో వుండి, స్థానికులకు ఎలాంటి ఉపయోగకరముగా లేదు. దీనిలో వున్న దొడ్లు మొత్తం ధ్వంసం అయి నిరుపయోగంగా వున్నాయి. దీని వలన కొద్ది సేపు వర్షంపడిన దొడ్లు పొంగి, దాని వలన వచ్చే వాసనతో స్థానికులు నరకం చూస్తున్నారు.

కావున, ఈ కమ్యూనిటీ హాలును దొడ్లతో సహా, పూర్తిగా కూల్చివేసి దాని స్థానే కొండ ప్రాంత వాసులకు ఉపయోగపడే విధంగా ఒక చక్కటి కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయాలని ఈ సందర్భముగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

111/111- అలాగే ఈ మధ్యనే పెంచిన డ్రైనేజీ, వాటర్ ఛార్జీలను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వాన్ని కోరుచున్నాను.

<u>శ్రీమతి పి.ఝాన్సీ లక్ష్మి, 18వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు</u>:-

112/112- స్థానిక 18వ డివిజను నందు శానిటేషన్ వార్డు మొత్తము చాలా ఇబ్బందికరముగా ఉన్నందు వలన సిబ్బందిని ఏర్పాటు చేయవలసినదిగాను, పుష్‌కార్టులు, రిక్షాలు, శానిటేషన్ పరికరములు ఏర్పాటు చేయవలసినదిగాను, సిబ్బందిని ఏర్పాటు చేయవలసినదిగాను, కల్వర్టులు బాగా పూడుకొనిపోయినవి కావున స్కిల్ట్ సిబ్బందిని ఏర్పాటు చేయవలసినదిగా

ప్రతిపాదించుచున్నాను. మేజర్ డ్రైను రిపేర్లు మరియు డంపర్ బిన్నులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

113/113- స్థానిక 18వ డివిజను నందు పంపింగ్ స్టేషను పూర్తిగా రిపేరులో ఉన్నది. కావున స్థానిక అండర్ గ్రౌండ్ లైనులు నిండి పొర్లి పారుతున్నాయి. కావున మోటార్లు ఏర్పాటు చేయవలసినదిగాను, ఎయిర్‌టెక్ మిషను చిన్నది యిచ్చుట వలన స్థానిక చిన్న చిన్న డ్రైనేజి లైనులు క్లియర్ చేయుటకు అనువుగా ఉండును కావున స్థానిక ప్రజలకు ఇబ్బంది కలుగకుండా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

114/114- 18వ డివిజను నందు అండర్ గ్రౌండ్ డ్రైనేజి లైనులను పెద్ద పైపులు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. దీని వలన స్థానిక ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు. రోడ్లపై బాగా నీరు పొంగి పారుచున్నవి, కావున త్వరితగతిన పనులు ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59 వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:-</u>

115/115- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 59వ డివిజను నందు స్థానిక ఎన్.ఎస్.సి.బోసునగర్ కాలనీ ఏర్పాటు సమయములో కొన్ని స్థలములు పార్కులుగా అభివృద్ధిపరచుటకు కేటాయించినారు. వీటిలో కొన్నిటికి మాత్రమే ప్రహరీ గోడలు నిర్మించినారు. మరి కొన్ని స్థలాలు అలాగే వదలివేయుట వలన అక్రమణలకు గురి అవుచున్నవి. కావున ఖాళీ స్థలములకు ప్రహరీ గోడలు నిర్మించి విలువైన కార్పోరేషన్ ఆస్తులను పరిరక్షించవలసినదిగా కోరుచున్నాను. మరియు ధ్వంసమైన ప్రహరీ గోడల స్థానములలో రిపేరు చేయించి గేట్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాను.

116/116- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 59వ డివిజను నందు అంతర్గత రోడ్లను సిమెంటు రోడ్లుగాను, తారు రోడ్లుగాను చేసియున్నారు. కానీ భూగర్భ డ్రైనేజి కారణముగా కొన్ని రోడ్లను త్రవ్వి అలాగే వదలి వేసియున్నారు. దీని వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొనుచున్నారు. మరియు భూగర్భ డ్రైనేజి వలన వదలివేసిన మట్టి కారి సైడ్ డ్రైనులోకి వెళ్లుట వలన మురుగునీరు పారుదలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడి ఇళ్లల్లోకి కూడా నీరు వెళ్లుచున్నది. కావున అంతర్గత రోడ్లను అభివృద్ధి పరచి అవసరమైన చోట్ల కల్వర్టులను నిర్మించి మురుగునీరు పారుదలకు సరియైన ఏర్పాటు చేసి ప్రజలను తీవ్ర ఇబ్బందుల నుండి గట్టెక్కించవలసినదిగా కోరుచున్నాను.

117/117- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 59వ డివిజను నందు మురుగునీరు పారుటకు దాదాపు 18 సంవత్సరముల క్రితము నిర్మించిన ఇటుకరాయి సైడ్ డ్రైనులు కాలక్రమములో అదృశ్యం అయి మురుగునీరు పారుదలకు తీవ్ర ఆటంకము కలుగుచున్నది. కావున అదృశ్యమైన స్థానములో సిమెంటు డ్రైనులు నిర్మించి మురుగునీరు పారుదలకు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచున్నాను.

<u>శ్రీ వెణుతురుమిల్లి హరనాధ స్వామి, 33వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:-</u>

118/118- 33వ డివిజనులో గల కొండ ప్రాంతములో గల నీటి సంబంధిత 3" G-1 లైను లీకునకు గురై నీరు వృధాగా పారుచూ ఇళ్లల్లోకి ప్రవేశించి అనేక ఇబ్బందులు మరియు నీటి కొరత ఏర్పడుచున్నది.

కావున సదరు 3" G-1 లైన్లకు లీకలు రాకుండా మరమ్మత్తులు చేయుట మరియు 3" G-1 లైను వాల్స్ రెండు వేయవలసినదిగా తెలియజేస్తూ ప్రతిపాదించుచున్నాను. సదరు ఈ ప్రాంతం రాజుల వీధి కొండపైన డోరు నెం.3-2-58 ఇంటి వద్ద చేయవలసి యున్నది.

119/119- 33వ డివిజను పరిధిలోని నాగేంద్రనగర్‌కు వెళ్లేదారికి సంబంధిత వడ్డెర వీధిలో 8 మెట్లు మరియు సైడు కాలువలు పూర్తిగా దెబ్బ తిన్నవి. మురుగు నీరు పరిసర ప్రాంత జనవాస ఇళ్లల్లోకి చేరి అనేక ఇబ్బందులు మరియు రోగాల బారిన పడుతున్నారు. కావున సదరు నిర్మాణ మరియు మరమ్మత్తులు త్వరితగతిన పునరుద్ధరించుటకు ప్రతిపాదించుచున్నాను.

120/120- 33వ డివిజను పరిధిలోని విద్యుత్ స్థంభాల కొరత కలిగియున్నది. కొండమీద రాముల వారి గుడి, రాజుల వీధి మరియు పరిసర ప్రాంతాలలో సుమారు 8 స్థంభాలు పూర్తిగా విరిగిపోయి పడిపోయే పరిస్థితిలో ఉన్నాయి. మరియు జనావాస ప్రాంతాలలో నూతనముగా 10 పోల్స్ ఏర్పాటు చేయవలసియున్నది. మొత్తము సదరు 18 విద్యుత్ స్థంభాలు పునరుద్ధరించుటకు ప్రతిపాదించుచున్నాను.

121/121- 33వ డివిజను పరిధిలోని జి.ఎన్.ఆర్. స్కూల్ (కొండ బడి) చాలా దయనీయమైన పరిస్థితిలో ఉన్నది. ఈ మధ్య కాలమునందు బడి నిర్మాణము పూర్తిగా దెబ్బ తిని గోడలు బీటలుబారి నీరు కారుచున్నది. ఈ పరిస్థితులలో అక్కడ పిల్లలకు కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం కారణముగా స్థానిక 29వ డివిజను పరిధిలోని లేబరు కాలనీలో గల ఉప్పలపాటి సుబ్బరాజు స్కూలుకు మార్చినారు. ఈ కారణముగా ఆ స్కూలుకు వెళ్లుటకు ట్రాఫిక్ సమస్య ఉన్నందు వలన పిల్లలను వారి తల్లిదండ్రులు స్కూలుకు పంపుటకు భయపడుచున్నారు. మరియు యిదే కారణముగా 400 మంది ఉండవలసిన పిల్లలు 200 కు తగ్గినారు.

పై ఈ విషయములో సంబంధించి జి.ఎన్.ఆర్. స్కూలు పునర్నిర్మాణము చేయుటకుగాను 5490 చ.అ. లు ఉన్నది. దానిని G+3 గా నిర్మించి క్రింది భాగమునందు కమ్యూనిటీ హాలుగా కేటాయించవలెనని భావించడమైనది. సదరు కమ్యూనిటీ హాలునకు పడమర 30 అడుగుల రోడ్డు మరియు తూర్పు 20 అడుగుల రోడ్డు వేరు వేరుగా ఉన్నందున నిర్మాణము G+3 గా చేయుటకు ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి పైడిమాల సుభాషిణి, 41వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:-</u>

122/122- స్థానిక 41వ డివిజను అండర్ గ్రౌండ్ డ్రైనేజి వేసి సుమారు 40 సంవత్సరములు అయినది. అప్పటి జనాభాతో లెక్కిస్తే యిప్పుడు పదిరెట్లు పెరిగినారు. అండర్‌గ్రౌండ్‌లో పైపులు చిన్నవి కావటము వలన డ్రైనులు పొంగి పొర్లుతున్నవి. నివాసములు అన్ని డ్రైనేజి నీటితో నిండిపోవుచున్నవి. కావున తక్షణమే వాటి ప్రదేశములలో పెద్ద పైపులైనులు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

123/123- స్థానిక 41వ డివిజను నందు వాటర్ లైనులు వేసి చాలా కాలము (సుమారు 40 సం.ములు)అగుట వలన లైనులు తుప్పుపట్టి లీకు అగుచున్నవి. త్రాగు నీటిలోకి డ్రైనేజి నీరు మరియు వ్యర్ధము వచ్చుచున్నవి. కావున వాటి ప్రదేశములలో కొత్త లైనులు వేసి స్థానిక ప్రజలకు యిబ్బంది లేకుండా చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

124/124- స్థానిక 41వ డివిజనులో రోడ్లు అన్నియు పూర్తిగా కృంగిపోయి, విరిగి డ్రైనులలో పడిపోయినవి. రోడ్లు విరిగి పడిపోవుట వలన డ్రైనేజి వ్యవస్థ పూర్తిగా దెబ్బతిన్నది.

కాలువలు తీయడానికి కూడా వీలు లేకుండా వున్నవి. కావున ప్రజల సౌకర్యార్థము వెంటనే రోడ్లను వేయించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

125/125- స్థానిక 41వ డివిజనులో శానిటేషన్ మరియు పారిశుధ్య సమస్య ఎక్కువగా ఉన్నది. ఎందువలననగా తగిన సిబ్బంది లేకపోవడం, ఉన్న సిబ్బందికి రిక్షాలు లేకపోవడం, తోపుడు బండ్లు లేకపోవడం వలన చాలా యిబ్బందిగా వున్నది. ప్రప్రథమముగా డివిజను మొత్తము మీద ఒకే ఒక డంపర్ బిన్ ఉన్నందు వలన చెత్త మొత్తము సి.కె.రెడ్డి రోడ్డు కాలువలో వేస్తున్నారు. కావున ఈ పారిశుధ్య సమస్యను పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చౌడిశెట్టి సుజాత, 17వ డివిజను మెంబరు గారి ప్రతిపాదనలు:-

126/126- 17వ డివిజనులో శాంక్షను అయినటువంటి రోడ్డు అనగా (పున్నమ్మతోటలోని అభయాంజనేయస్వామి గుడిరోడ్డు, పోలీసు క్వార్టర్సు రోడ్డు, పి.డబ్ల్యు.డి.క్వార్టర్సు రోడ్డు) పూర్తిగా ధ్వంసమై వున్నవి. ప్రజలు చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు. కాబట్టి తక్షణమే శాంక్షను అయిన రోడ్లను వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

127/127- 17వ డివిజనులో ఉన్నటువంటి (గ్రీన్ ల్యాండ్ బ్యాక్ సైడ్) పకీరుగూడెం వాసులు మంచినీటికోసం చాలా యిబ్బందులు పడుచున్నారు. ఫకీరుగూడెంలో ప్రజల ఇళ్లకు ట్యాప్ కనెక్షన్స్ యిచ్చారు కాని నీటి సప్లయి లేదు. కాబట్టి వెంటనే వాటర్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవలెనని ప్రతిపాదించుచున్నాను.

128/128- 17వ డివిజనులో ఉన్న వై.పి.రావు హాస్పటల్ రోడ్డు మరియు నేషనల్ హైవే నెం.5 రహదారిని కలుపుతూ బందరు కాలువ మీద వంతెన నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

129/129- 17వ డివిజనులో ఉన్నటువంటి వై.పి.రావు హాస్పటల్ చివర ఉన్న బందరు కాలువ ఒడ్డున ఉన్న ఒకే ఒక పార్కుని డెవలప్‌మెంట్ చేయమని కోరుకుంటున్నాము. ఈ పార్కుకి వాచ్‌మెన్ లేరు. దానిని క్లీనింగ్ చేయడము లేదు. దానిలో బెంచీలు లేవు. యిది వాకర్స్ పార్కు. కాని వాకింగ్ చేయడానికి వీలుగా లేక చాలా మంది బాధపడుచున్నారు. కాబట్టి ఈ పార్కుని డెవలప్ చేయమని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:-

130/130- స్పెషల్ ఆఫీసర్ పాలనలో వేసినటువంటి అన్ని రకముల పన్నులను రద్దుపర్చవలసినదిగా ప్రతిపాదించడమైనది.

131/131- దేవినేని కొండ : ఈ ప్రాంత ప్రజలు రోడ్డు సరిగా లేకపోవడం వలన కొన్ని చోట్ల రోడ్డు లేక ప్రజలు చాలా యిబ్బంది పడుచున్నారు. రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేయుట, మంచి నీరు కొండ ప్రాంతం వారికి రెండు పూటలా సక్రమముగా యివ్వాలని ప్రతిపాదించడమైనది.

132/132- బెత్లెహామ్ నగర్ : ఈ ప్రాంతములో రోడ్లు సరిగా లేవు, మెట్లు కూడా సరిగా లేక నానా యిబ్బంది పడుచున్నారు. డ్రైనేజి కూడా సరిగా లేకపోవడము వలన ప్రజలు యిబ్బంది పడుచున్నారు. వర్షాలకు రోడ్లు కొట్టుకుపోయి ప్రమాదకర పరిస్థితిలో ఉన్నాయి. కొండప్రాంతములో రిటైనింగ్ వాల్ ఏర్పాటు చేయుట, మెట్లు సరిగా లేకపోవడం వలన చిన్న పిల్లలు, వృద్ధులు చాలా యిబ్బందులు పడుచున్నారు.

133/133- మాచవరం : యారం వారి వీధి యారంవారి వీధి క్వారిలో వాటర్ ఎప్పుడు నిలువ ఉంటుంది. సుమారు 250 కుటుంబాలు వాడుకునే వాటర్ అందులోకి వస్తుంది. దాని వలన ప్రజలు చాలా యిబ్బందులకు గురి అగుచున్నారు. దీని వలన దోమలు విపరీతముగా ఉన్నాయి. దీని వలన ప్రజలు రోగాల బారిన పడుచున్నారు. అంతేకాకుండా దానిని ఆక్రమించే ప్రయత్నాలు జరుగుచున్నాయి. కావున దానికి శాశ్వత పరిష్కారము చేయగలరని ప్రతిపాదించడమైనది.

134/134- కార్మిక నగర్ : ఈ ప్రాంతములో మెట్లు నిర్మించి 15 సంవత్సరములు అవుతుంది. దాన్పైన కూడా యిళ్లు వేసి నివాసం ఉంటున్నారు. కావున మెట్లు యింకా పొడిగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అలాగే మా డివిజన్ కొండ ప్రాంతం అత్యంత ప్రమాదకరంగా ఉంటుంది. అందువలన ఆ మెట్లు ఎక్కుటకు పైపురైలింగ్ వేయవలసినదిగా ప్రతిపాదిస్తున్నాను.

135/135- 4వ డివిజన్ పరిధిలోగల ఏలూరు రోడ్డు మాచవరం డౌన్ రెవెన్యూ కాలనీ నందు మరియు పడవలరేవు సెంటర్‌లో గల రోడ్డు పల్లము అవటము వలన పై కొండ మీద నుండి వచ్చు మురికి నీరు ఏలూరు రోడ్డు దాటి రైవస్ కాలువలోకి వెళ్లాలి. అయితే ఈ కల్వర్టులు మూయడము వలన ఆ వాటర్ కూడా మాచవరం డౌన్‌లోనికి రావటము వలన ఏలూరురోడ్డు ట్రాఫిక్ జామ్ అవుతుంది. కావున ఏలూరు రోడ్డు దాటి నీళ్లు వెళ్లే కల్వర్టును పెద్దదిగా చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

136/136- స్థానిక 4వ డివిజను నందు మాచవరం డౌన్ నందు ఉన్న పన్నీర మల్లీఖార్జున చంద్రమతి మునిసిపల్ స్కూల్ నందు టాయిలెట్స్ పిల్లలకు సరిపడినన్ని లేనందున పిల్లలు చాలా అసౌకర్యమునకు గురి అగుచున్నారు. మరియు అశుభ్రంగా ఉంటున్నాయి. కావున టాయిలెట్స్ రిపేరు చేసి మరికొన్ని సౌకర్యాలు కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ జాస్తి సాంబశివరావు, 8వ డివిజను వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

137/137- నూతనముగా ఎన్నికైనటువంటి కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్ నందు భారతదేశములో నూతనముగా 100 స్మార్ట్ సిటీలను ఏర్పాటు చేయుటకు, అభివృద్ధి చేయుటకు నిర్ణయించినట్లు పొందుపరచడం జరిగినది. సదరు100 స్మార్ట్ సిటీలయందు విజయవాడ నగరము ఉండునట్లుగా రాష్ట్రప్రభుత్వం ద్వారా కృషి చేయవలసినదిగా, అందులకు అవసరమైనచర్యలు చేపట్టుటకు తగు ప్రతిపాదన చేయవలసినదిగా కోరుచున్నాను.

138/138- మునిసిపల్ కాలనీ యందు నిర్మించినటువంటి వాటర్ ట్యాంకు ప్రారంభించినప్పటికి యిప్పటి వరకు ఉపయోగములోనికి తీసుకురాలేదు. సదరు వాటర్ ట్యాంకుకు మోటర్లు కానీ ఇన్‌లెట్, అవుట్‌లెట్ కనెక్షన్లు గాని యివ్వలేదు. ఈ వాటర్ ట్యాంకును ఉపయోగించటానికి తీసుకువస్తే కొన్ని ప్రాంతాలకు సక్రమమైన మంచినీటి సరఫరా చేయగలుగుతాము. కనుక వెంటనే వాటర్ ట్యాంకు పనిచేయుటకు అవసరమైన పనులు యుద్ధ ప్రాతిపదిక మీద దీనిని ఉపయోగములోనికి తీసుకువచ్చి గాయత్రీనగర్ ప్రాంతానికి కూడా సదరు వాటర్ ట్యాంకు నుండి మంచినీరు సరఫరా అందించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

139/139- నేషనల్ హైవే నుండి ఆటోనగర్‌కు వెళ్లు గురునానక్ రోడ్డు ప్రారంభంలో చాలా ఇరుకుగా ఉన్నది. మరియు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయివున్నది. రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉన్నది. కావున గురునానక్ రోడ్డు వెడల్పు చేసి పున:నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

140/140- 5 అండ్ 13 బస్సు రూటు యందు సున్నపు బట్టీల సెంటర్ నుండి నేషనల్‌హైవే సర్వీసురోడ్డు యందు కలుపు డ్రైన్ పూర్తిగా పాడైపోయినది. మరియు రోడ్డు మార్జిన్స్ ప్రమాదకరముగా ఉన్నవి. కొండ ప్రాంతమున నీరు మొత్తము ఈ డ్రైనుకు రావటము వలన సదరువాటర్ ఈ డ్రైను లీడ్ చేయడం లేదు కనుక 5 అండ్ 13 బస్సు రూటు యందు డ్రైన్ నిర్మించి మరల కొండప్రాంతము నుండి వచ్చే నీరు మళ్లించడానికి సున్నపుబట్టీల కార్నర్ నుండి అమ్మా కళ్యాణ మండపం ముందు భాగంలో డ్రైన్ నిర్మించి ఐ.టి.ఐ. కాలేజి రోడ్డు డ్రైనుకు కలుపుటకు డ్రైను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

141/141- మోడరన్ సూపర్ మార్కెట్ ప్రక్క రోడ్డు, స్టేట్ బ్యాంక్ కాలనీ రోడ్డు యందు డ్రైన్, విక్రమ్ అపార్టుమెంట్ ముందుగా, కంచుకోట బజారు యందు డ్రైన్ నిర్మించి, ప్రక్కనే డ్రైన్ కలుపుచూ, డ్రైన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ బుల్లా విజయ కుమార్, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

142/142- స్థానిక 50 వ డివిజను నందు పంపింగ్‌స్టేషన్ నందు 3 మోటార్లు కలవు. వాటిలో ఒకటి మాత్రమే పనిచేస్తున్నది. మిగిలిన రెండు మోటార్లు పని చేయడము లేదు. దాని వలన అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు పొంగి రోడ్లపైకి వస్తున్నాయి. దాని వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున పంపింగ్ స్టేషన్ నందు ఉన్న మోటార్లు కెపాసిటీని పెంచవలసినదిగాను, ఇప్పుడు ప్రస్తుతము 10 HP పవర్ గల మెటారు ఉన్నది. అ ప్రదేశములో 15 HP గాని 20 HP మోటార్స్ బిగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

143/143- ముఖ్యమంత్రిగారు ఎన్నికల వాగ్ధానములలో భాగముగా డ్వాక్వా ఋణాలు మాఫీ చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగాను ప్రతిపాదించుచున్నాను.

144/144- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో పెంచిన నీటి ఛార్జీల వలన ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున నీటి ఛార్జీలు వెంటనే తగ్గించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ భవకుమార్ బొప్పన, 3వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:-</u>

145/145- 3వ వార్డులో గల లూర్థునగర్‌లో గల మేరిమాత చర్చి నుండి సెయింట్ జోసెఫ్ గరల్స్ హైస్కూలు ప్రాంతములో భూగర్భ డ్రైనేజి పనులు ప్రారంభించి కొంతవరకు మాత్రమే చేసి గత 3 సంవత్సరముల నుండి పూర్తి చేయకుండా అసంపూర్తిగా ఉంచడమైనది. ఈ పనిపై నిధులు తెచ్చిన ప్రజోపయోగములోనికి తీసుకురాకపోవడము వలన ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అగుచున్నందున తక్షణమే సదరు పనులను పూర్తి చేసి ప్రజోపయోగములోనికి తీసుకురావలసినదిగా ప్రతిపాదించడమైనది.

146/146- 3వ వార్డులో గల గంగి రెద్దుల దిబ్బ నుండి వచ్చే రెండు సైడ్ డ్రైనులు ఒకటి పెద్దదిగా మరొకటి చిన్నదిగా ఉన్నది. ఆ ప్రాంతములో నివాసులు ఎక్కువగా ఉండడము వలన అక్కడ నుండి వస్తున్న మురికి నీరు, చెత్త చిన్న డ్రైన్ ద్వారా సైంట్ జో సెఫ్ గరల్స్ హైస్కూలు మధ్యలో నుండి వెళ్లుతున్నది. అలాగే లూర్థునగర్ నుండి వస్తున్నమరో డ్రైన్ కూడా స్కూల్

మధ్యలో ఉన్న డ్రైన్‌కి కలపటముతో ఆ డ్రైన్ నుండి వచ్చే మురికినీరు స్కూలు ఆవరణలోనికి వస్తున్నది. దీని వలన స్కూలులోని పిల్లలకు అనారోగ్య సమస్యలు వస్తున్నవి. కావున అ సైడ్ డ్రైన్‌ని అవసరమునకనుగుణముగా వెడల్పు పెంచి దానిని సి.సి.డ్రైన్ గా నిర్మాణము చేయడానికి ప్రతిపాదించడమైనది.

147/147- గుణదలలోని వడ్డెర కాలనీ, కాపుల బజారు, ఇ.ఎస్.ఐ. దగ్గరలోని చిన్న రైస్ మిల్లు రోడ్డు అండర్‌గ్రౌండ్ డ్రైనేజి కొరకు పగులగొట్టినారు. ఈ పనులు జరిగి 3 సంవత్సరములు గడుస్తున్నా ఇంతవరకు ఈ రోడ్లను బాగుచేయలేదు. దీని వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున ఈ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజోపయోగములోనికి తీసుకురావలసినదిగా ప్రతిపాదించడమైనది.

148/148- గుణదల దగ్గర మైత్రీనగర్‌లోని వాటర్ ట్యాంకు నుండి వచ్చే త్రాగు నీరు అపరిశుభ్రంగా ఉండుట వలన ప్రజలు అనారోగ్యం పాలగుతున్నారు. ఈ విషయమై విచారించగా వాటర్ ట్యాంకు మరమ్మత్తులు చేయవలసిన అవసరమైయున్నదని తెలియుచున్నది. కావున సదరు వాటర్ ట్యాంకునకు అవసరమైన మరమ్మత్తుల పనులు తక్షణమే చేసి ప్రజలకు రక్షిత మంచినీటి సరఫరా చేయునట్లు ప్రతిపాదించడమైనది.

149/149- గుణదల మేరిమాత చర్చి వద్ద ఆంజనేయస్వామి గుడి (హరినాథ కొట్టు రోడ్డు) దగ్గర, అరుల్‌నగర్ ఆర్.సి.ఎమ్.చర్చి దగ్గరలోని ఫిల్మ్ కాలనీ ప్రాంతములో గుడుల మరియు స్కూల్ ఉన్నందున ఆ ప్రాంతము రాకపోకలతో రద్దీగా ఉంటుంది. ఈ ప్రాంతములో వాహనముల వేగము నియంత్రణ లేకపోవుట వలన తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. కావున వాహన వేగాన్ని నియంత్రించడానికి అ ప్రాంతాలలో ప్రమాదాలను అరికట్టడానికి స్పీడ్ బ్రేకర్ ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించడమైనది.

150/150- క్రీస్తురాజపురం దగ్గరలోని డోరు నెం.53-3-80 బోసు గారి ఇంటిపైన గల కొండ ప్రాంతములో నివిసిస్తున్న ప్రజల ఉపయోగార్ధం మెట్లు, సైడ్ డ్రైనులు లేక తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున ప్రజల సౌకర్యార్థము మెట్లు, డ్రైనులు ఏర్పాటు చేయుటకు తీర్మానించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి ఎ. వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:-</u>

151/151- 49వ డివిజను పాత రాజరాజేశ్వరిపేట, కంసాలిపేటకు వెళ్లు ఎర్రకట్ట ర్యాంపునకు కీ.శే.ధనేకుల వెంకటేశ్వరరావుగారి ర్యాంపుగా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

152/152- 49వ డివిజను పాత రాజరాజేశ్వరిపేటలో కీ.శే.చంద్రరాజేశ్వరరావు స్మారక నగరపాలక సంస్థ కమ్యూనిటీ హాలును రూ.12 లక్షలతో ఎమ్.ఎల్.ఏ. నాజర్‌వలి గారి ACDP నిధులు మరియు విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ నిధులతో నిర్మించి ది.05-10-2010న ప్రారంభోత్సవము జరిగియున్నది. కాని వంటశాలను నిర్మించలేదు. వంటశాలను నిర్మించితే పాత రాజరాజేశ్వరిపేట, కంసాలిపేట ప్రజలు శుభకార్యములు చేసుకొనుటకు యితర ప్రాంతములకు వెళ్లకుండా కమ్యూనిటీ హాలు అందుబాటులో ఉంటుంది. మరియు కార్పోరేషన్‌కు ఆదాయము కూడా వస్తుంది. కావున వంటశాలను నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

153/153- 49వ డివిజను పాత రాజరాజేశ్వరిపేటలో మహంకాళమ్మ గుడి వెనుక రైల్వే ట్రాక్ ప్రక్కన ఉన్న కాలువలో సిల్ట్ చెత్త చెదారము పూడికతో నిండిపోయినది. అక్కడ ప్రజలు వర్షాకాలము వస్తే అక్కడ ఉన్న నీరు అంతా ఇళ్లల్లోకి చేరి ముంపుకు గురవుతాయి. మహంకాళమ్మ గుడి వెనుక కాలువ మొదలుకొని అదే రోడ్డు చివర అపార్టుమెంట్స్ వరకు దాటుకొంటూ రాజరాజేశ్వరిపేట రైల్వే గేటు వరకు ఈ కాలువలో పూడిక తీయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కె.దుర్గా భవాని, 51 వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:-

154/154- 51వ డివిజన్‌లో అయోధ్యనగర్ మధ్యకట్ట పునర్నిర్మాణానికి సంబంధించిన పనులు త్వరగా మొదలు పెట్టవలసినదిగా నేను ప్రతిపాదించుచున్నాను.

155/155- 51వ డివిజన్‌కు సంబంధించిన నూజివీడు ప్రధాన రహదారిపై (ప్రభాస్ కాలేజి టు బుడమేరు బ్రిడ్జి) డివైడర్‌ను నిర్మించవలసినదిగా నేను ప్రతిపాదించుచున్నాను.

156/156- 51వ డివిజనుకు సంబంధించిన కమ్యూనిటీ హాలును ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌గా మార్చవలసినదిగా నేను ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి దొమకొండ జ్యోతి, 7వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:-

157/157- 7వ డివిజనులో వాటర్ పైపు లైన్సు పాతవి పగిలిపోయి వాటిని రీప్లేస్ చేసి కొత్తవి వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

158/158- 7వ డివిజనులో గుమ్మడి ప్రకాశరావు వీధి కొండపైన చాట్రగడ్డ ప్రభుదాస్ గారి ఇంటి వద్ద రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

159/159- శ్రామిక విద్యా పీఠం నుండి గంగానమ్మ గుడి రోడ్డు వరకు గుమ్మడి ప్రకాశరావు రోడ్డు వరకు కొత్తరోడ్డు వేయమని ప్రతిపాదించడమైనది.

160/160- పటమటవారి వీధిలో పాత అండర్ గ్రౌండ్ డ్రైనేజి తీసి కొత్త లైను వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కొండపల్లి అనసూయ, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

161/161- 43వ డివిజను సాంబమూర్తి రోడ్డులో కొత్త వంతెన దగ్గరలో కరంటు స్టేషన్‌కు, రామాలయమునకు మధ్యలో నిరుపయోగముగా ఉన్న స్థలములో కళ్యాణ మండపము నిర్మాణానికి ప్రతిపాదించడమైనది.

162/162- 43వ డివిజనులో పొట్టి శ్రీరాములు పార్కునందు కమ్యూనిటీ హాలు నిర్మాణము అగినది. అంతకుముందు పాత బిల్డింగులో వున్న మునిసిపల్ ఆఫీసులు, ఇంజనీరింగు విభాగము, మునిసిపల్ హెల్త్ హాస్పటల్‌ను కమ్యూనిటీ హాలు కాకుండా ఈ ఆఫీసులను టి.వి.ఆర్. స్కూలు నందు కాక మరల అచ్చటకే మార్చాలని దానిలో ఈసేవా కేంద్రము కూడా ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది.

163/163- 43వ డివిజను సాంబమూర్తి రోడ్డులో దుర్గాపురం బిల్డర్సు అసోసియేషన్ హాలు ఎదురుగా దోభీఖానా నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

శ్రీమతి నాగోతి నాగమణి, 31 వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

164/164- 31వ డివిజన్ లో కారేపతి వీధి, జొన్నల గడ్డ మస్తాన్ వీధి, పెండెం రాముల వీధి మరియు కలరా హాస్పిటల్ వెనుక రోడ్డులో కొండ ప్రాంతము పాడైపోయిన డ్రైయినులు, మెట్లు ఉన్నవి. కావున మా యందు దయవుంచి పాడైపొయిన డ్రైయినులు, మెట్లు మరియు ప్యాచ్ వర్క్‌లు బాగు చేయవలసిందిగా ప్రతిపాదన.

165/165- 31వ డివిజన్‌లో వీధి లైట్లు స్థంభాలు టైనరు పేట, అట్టకటాల్, కారేపతి వీధి, ఐజక్ వీధి, జొన్నలగడ్డ మస్తాన్ వీధి, పురుషోత్తం వీధిలలో పడిపోవుటకు స్థంభాలు ఉన్నవి. 3 స్థంభాల క్రింది భాగం మొత్తం తుప్పుపట్టిపోయి పడిపోవుటకు సిద్ధంగా ఉన్నవి. కావున మా యందు దయవుంచి కొన్ని స్థంబాలు మార్పించి మరియు కొన్ని స్థంబాలు దిమ్మలు కట్టించవలసిందిగా ప్రతిపాదన.

166/166- 31వ డివిజన్ లో కలరా హాస్పిటల్ ఎదురు సందులో పుచ్చల పల్లి లాలా సుందరయ్య స్కూల్ రోడ్డు కంటే స్కూలు పల్లముగా ఉండుటవలన వర్షపు నీరు నిలిచి పోవుచున్నది. స్కూల్ నందు రేకుల షెడ్డు ఉన్నది. ఆ రేకుల షెడ్డు వర్షము వస్తే నీరు కారిపోవుచున్నది. దీని వల్ల స్కూలు పిల్లలుకు బాగా ఇబ్బందిగా ఉన్నది. కావున స్కూల్ గ్రౌండ్ లెవెల్ ను ఎత్తు పెంచి మరియు రేకుల షెడ్డుకు తొలగించి శ్లాబుతో గదులు నిర్మించవలసినదిగా ప్రతిపాదన.

167/167- 31వ డివిజన్ లో కుమ్మరి వీధిలో 4 సందులు మరియు K.L రావు నగర్ ప్రాంతంలో D.No.57/1-1 నుండి 5-7/8-1 వరకు మొత్తం 8 సందులు వాటి అడ్డ రోడ్లు బాగా పల్లముగా ఉన్నవి. చిన్నపాటి వర్షము కురిసినా మోకాలి లోతు నీరు నిలిచిపోవుచున్నది. రెండు మూడు గంటల వరకు వర్షపు నీరు అలాగే నిలిచిపోవుచున్నది. మెయిన్ రోడ్డు ఎత్తుగా ఉండి అడ్డ రోడ్డు పల్లముగా ఉండుట వలన వర్షము నీరు నిలిచిపోవుచున్నది. కావున కుమ్మరి వీధి 4 రోడ్లు మరియు రావు నగర్ 8 రోడ్లు ఎత్తు పెంచి వర్షపు నీరు నిలిచి పోకుండా ప్రజలు ఇబ్బందులు తొలగించవలసిందిగా ప్రతిపాదన.

శ్రీమతి కొరికాని అనురాధ, 32వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

168/168- 32వ డివిజన్‌లో చిట్టినగర్ సాధుజాన్ వీధి కొండపైన (నౌరంగం పై భాగమున) వాటర్ ట్యాంక్ నిర్మించవలెను.

169/169- వృద్ధులు మరియు వికలాంగులు వితంతువులకు కలరా హాస్పిటల్ సర్కిల్-1 ఆఫీసు నందు పెన్షన్లు ఇచ్చుచున్నారు. ఈ డివిజన్, ప్రజలకు దూరముగా ఉన్న కారణము వలన పెన్షన్లు 32వ డివిజన్ నందు ఈద్గా మహల్ వెనుక భాగము కార్పొరేషనుకు సంబంధించిన నిరుపయోగముగా ఉన్న రేకుల షెడ్డులోనికి మార్చవలసిందిగా ప్రతిపాదన.

శ్రీ ఆత్కూరి రవి కుమార్, 45 వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు

170/170- రమాదేవి స్కూల్ ఎదురుగా, నేతాజీ రోడ్డు చివర పసుపుతోట ఏరియాలో ఉన్న సైడ్ కాల్వల రివిట్‌మెంట్ పగిలిపోయి సిమెంటు రోడ్డు కూడ బీటలు వారుచున్నందున వెంటనే సైడ్ కాల్వల రివిట్‌మెంట్ ఏర్పాటు చేయగలరని ప్రతిపాదన.

171/171- మధురానగర్‌లో దోమల బెడద ఎక్కువగా ఉన్నందున ఫ్యాగింగ్ మెషిన్ ఏర్పాటు చేయగలరని ప్రతిపాదన.

172/172- మధురానగర్ మెయిన్ రోడ్డులో ఉన్న ఏలూరు కాల్వ మీద ఉన్న బ్రిడ్జిని పూర్తి చేయాలని ప్రతిపాదన.

173/173- మధురానగర్ ఏలూరు కాల్వ గట్టుమీద పెండింగ్ వున్న ఇళ్ళ ను పూర్తిగా తొలగించి ఏలూరు కాల్వగట్టు V.V నర్సరాజు రోడ్డును నిర్మాణము చేయగలరని ప్రతిపాదన.

174/174- మధురానగర్ మెయిన్ రోడ్డులో ఉన్న గద్దే వెంకట్రామయ్య పార్కులో ఉన్నటువంటి కళ్యాణ మండపాన్ని సత్వరమే నిర్మాణము చేయాలని ప్రతిపాదన.

175/175- మధురానగర్ మెయిన్ రోడ్డులో ఉన్న రైల్వే గేటు దగ్గర ట్రాఫిక్ సమస్యలు తీవ్రముగా ఉన్నందువలన ఫ్లై ఓవర్ నిర్మాణము గాని లో బ్రిడ్జి నిర్మాణము గాని వెంటనే చేపట్టాలని ప్రతిపాదన.

176/176- మధురానగర్ పప్పుల మిల్లు రోడ్డు మెయిన్ రోడ్డుల ప్యాచ్ వర్క్ వెంటనే చేపట్టాలని ప్రతిపాదన.

177/177- మధురానగర్ పసుపుతోట, నేతాజీ రోడ్డు రమాదేవి స్కూల్ ఏరియాలో ఉన్న కల్వర్టుల మీద సిమెంటు దిమ్మెలు లేనందువలన కొత్తవి ఏర్పాటు చేయగలరని ప్రతిపాదన.

178/178- మధురానగర్ పప్పుల మిల్లు దగ్గర శివాలయం ప్రక్కన రైవస్ కాల్వ దగ్గర కర్మల భవనము వెంటనే ఏర్పాటు చేయగలరని ప్రతిపాదన.

179/179- మధురానగర్ మంచినీటి పంపుల నీటి విడుదల సమయాన్ని పెంచగలరని ప్రతిపాదన.

180/180- మధురానగర్ ఏరియాలో గ్రీనరీ, పార్కులు అభివృద్ధి చేయగలరని ప్రతిపాదన.

శ్రీ యేదుపాటి రామయ్య, 28వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

181/181- 28వ డివిజన్ పరిధిలో గల దర్గా ప్లాట్స్ నందు గల య.2-70 సెంట్ల పార్కు స్థలము అన్యాక్రాంతము కాకమునుపే ప్రహరీ గోడను నిర్మించి కార్పోరేషన్ ఆస్తిని కాపాడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

182/182- 28వ డివిజన్ పరిధిలో ప్రజల అవసరముల కొరకు ఏర్పాటు చేసినటువంటి కమ్యూనిటీ హాలును పోలీసు స్టేషన్‌కు అప్పగించినందున, ప్రజల అవసరార్ధము తక్షణమే ఒక కమ్యూనిటీ హాలు నిర్మాణము చేయాలని ప్రతిపాదించుచున్నాను.

183/183- 28వ డివిజన్ పరిధిలో చాలా వరకు అండర్ గ్రౌండు కనెక్షన్స్ ఇవ్వకుండా, పన్ను నోటీసులలో డ్రైనేజీ ట్యాక్స్‌ను వసూలు చేయుచున్నారు. కావున తక్షణమే అండర్ గ్రౌండు డ్రైనేజి కనెక్షన్స్ పూర్తి చేసి, ఇంత వరకు కనెక్షన్స్ ఇవ్వకుండా వసూలు చేసిన ట్యాక్స్‌లను రద్దుపరచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

184/184- 28వ డివిజన్ పరిధిలో గల హౌసింగ్ బోర్డు కాలనీ, టెలీఫోన్ కాలనీ, లలితా నగర్, పోలీసు కాలనీ, దర్గా ప్లాట్స్‌లలో చాలా వరకు తారు రోడ్లు పూర్తి చేయలేదు. సైడు కాల్వల నిర్మాణముతో, తారు రోడ్డు కాని, సిమెంటు రోడ్డు కాని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

185/185- 28వ డివిజన్ పరిధిలోని హౌసింగ్ బోర్డు కాలనీ నందు కార్పోరేషన్ వారి స్థలములు చాలా కలవు. వాటిలో గ్రంధాలయమును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

186/186- 28వ డివిజన్ పరిధిలో చాలా వరకు కరెంటు స్థంభాలు విరిగిపోయి, వైర్లు ప్రజలకు తగులునంత తక్కువ ఎత్తుకు జారి వున్నవి. వీటి వలన ప్రజలకు ప్రాణాపాయము సంభవించే అవకాశము కలదు. కావున, క్రొత్త స్థంభాలు ఏర్పాటు, ముఖ్య కూడలిలలో యస్.వి. ల్యాంప్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

187/187- 28వ డివిజన్ పరిధిలో పార్కుల నిమిత్తము వదలబడిన స్థలాలు చాలా వరకు ప్రహరీ గోడలులేక అన్యాక్రాంతము అవుతున్నవి. మరియు సంఘ వ్యతిరేక చర్యలకు కూడా నిలయాలుగా మారుతున్నవి.

కావున, డివిజన్ పరిధిలో పార్కుల కొరకు వదలబడిన ప్రహరీ గోడ నిర్మాణము, పచ్చదనము, వాకింగ్ ట్రాక్‌లు మరియు వాటి సంరక్షణ కొరకు కమిటీలను ఏర్పాటుచేసి, నగరపాలక సంస్థ జీతములతో వాచ్‌మెన్‌లను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.

188/188- కార్పోరేషన్ పరిధిలోని 27, 28వ డివిజన్‌ల మధ్య ఉన్నటువంటి హనుమయ్య వీధిలో సైడు కాల్వలను నిర్మించి, తారు రోడ్డు కాని, సిమెంటు కాంక్రీటు రోడ్డు కాని వేయాలని ప్రతిపాదన.

189/189- 28వ డివిజన్‌లోని పోలీసు కాలనీలో గల రైతు బజారు రోడ్డునకు తారు రోడ్డును వేస్తున్నారు. కాని వర్షపు నీరు పోవుటకు సైడు కాల్వల నిర్మాణము జరుగలేదు. కావున రోడ్డు కిరువైపుల సైడు కాల్వల నిర్మాణము జరపాలని ప్రతిపాదన.

190/190- 28వ డివిజన్ పరిధిలో గల దర్గా ప్లాట్స్ నందు గల ఆర్.యస్. నెం.63 నందలి య.35-20 సెంట్ల భూమిలో లేఅవుట్ నెం.53/89లో సుమారు 377 ప్లాట్లు ఏర్పాటుచేసి పార్కు కొరకు సుమారు య.2-70 సెంట్ల భూమిని పార్కు నిర్మాణము కొరకు వదలి ఉన్నారు. కార్పోరేషన్ వారి తీర్మానము నెం.361/04 ద్వారా చాలా వరకు ఇంటి ప్లానులకు అనుమతి మంజూరుచేసి యున్నారు. కార్పోరేషన్ వారు అండర్ గ్రౌండు డ్రైనేజి, మంచినీటి సరఫరా, వీధి లైట్లను ఏర్పాటు చేసియున్నారు.

ప్రస్తుతము టౌన్ ప్లానింగ్ వారు భవన నిర్మాణ ప్లానులను మంజూరు చేయుట నిలుపుదల చేసియున్నారు. కావున, వెంటనే భవన నిర్మాణ ప్లానులను మంజూరు చేయవలసినదిగా టౌన్ ప్లానింగ్ వారిని ఆదేశించవలసినదిగా ప్రతిపాదన.

<u>శ్రీమతి సుకాశి సరిత, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:-

191/191- 34వ డివిజన్‌లోని మంచి నీటి పైపు లైనుల రంధ్రాలు పడి మరియు పైపు లైనులు తుప్పు పట్టి దెబ్బతిని వున్నవి వీటి వలన ఎక్కువ మొత్తంగా మంచినీరు వృధా అవుతుంది. దీనివలన కోండపై భాగం నివసించు ప్రజలకు మంచినీరు అందటం లేదు. అలాగే పైపులైనుల

కొంతమేరకు వేయవలసిన అవసరము ఉన్నది. తక్షణమే ఈ పనులను ప్రారంభించవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

192/192- 34వ డివిజన్‌లోని రాజగిరి వారి వీధి డోర్ నెం.9-27-15, 9-27-16 డోర్ నెం.ల పరిధిలోని మెట్ల మార్గం మరియు రాయన చిట్టిబాబు వీధి 9-31-3 కోండ పై భాగం మెట్ల మార్గం సైడ్ కాలువలు పూర్తిగా దెబ్బతిని శిధిలావస్థలో వున్నవి. ఈ మెట్ల మార్గంలో నివసించు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఈ పని నిమిత్తం టెండర్ ప్రక్రియ ముగిసినది అయినా ఇంత వరకు ఈ పని ప్రారంభించలేదు తక్షణమే ఈ మెట్ల మార్గంను సైడ్ కాలువలను బాగు చేయవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

193/193- 34వ డివిజన్‌లోని అండర్ గ్రాండ్ డ్రైనేజి (UGD) పనుల నిమిత్తం తీసిన గోతులు పూడ్చని కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారు. కావున గోతులు పూడ్చె పని కార్యక్రమం మరియు డ్రైనేజి పనుల నిమిత్తం ఏర్పాటు చేసియున్న మ్యాన్ హోల్స్ శుభ్రం చేయుట వెంటనే ప్రారంభించవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

<u>శ్రీ షేక్ హబీబుల్లా, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

194/194- 27వ డివిజన్ పరిధిలో గల గాంధీ బొమ్మ రోడ్, వర్క్ షాపు రోడ్, హనుమయ్య వీధి, డాల్ఫిన్ బార్ రోడ్డు, RTC వర్క్ షాపు రోడ్, కరకట్ట సౌత్ రోడ్‌లో గల రోడ్లను, సైడ్ కాల్వలను నిర్మించి, తారు రోడ్లను కాని, సిమెంట్ కాంక్రీట్ రోడ్లను కాని వేయవలసినదిగా ప్రతిపాదన.

195/195- 27వ డివిజన్ పరిధిలో గల లారీ స్టాండ్ నందు గతంలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయలని కోరారు. కాని ఇంత వరకు నిర్మాణం జరుగలేదు. లారీ స్టాండ్‌లో గల స్థలంలో వెంటనే ప్రజా వైద్యశాల నిర్మించాలని ప్రతిపాదన.

<u>శ్రీమతి దేవినేని అపర్ణ, 2వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

196/196- గురునానక్ కాలనీ మెయిన్ రోడ్‌ను NH-5 నుండి ఆటోనగర్ వరకు 100 FT రోడ్డుగా విస్తరించుట.

197/197- భారతీ నగర్ రోడ్ నెం.8 ను భారతీ నగర్ మెయిన్ రోడ్ నుండి గురునానక్ కాలనీ మెయిన్ రోడ్ వరకు పక్కా రోడ్డుగా నిర్మించుటకు.

198/198- నూతనంగా అభివృద్ధి చెందుతున్న శ్రీరామచంద్రానగర్‌లో అంతర్గత రోడ్లను నిర్మించుటకు ప్రతిపాదన.

<u>శ్రీ ఉమ్మడి వెంకటేశ్వరరావు , 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

199/199- 25వ డివిజన్ లోని పెద్దమ్మ గుడి ఏరియా సమీపములోని 22 దొడ్లు వున్నాయి. దానిలో 2 మాత్రమే పని చేయుచున్నాయి. వాటిని వెంటనే మరుమత్తులు చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

200/200- 25వ డివిజన్ లోని హైడ్ వాటర్ వర్క్సు ఎదురుగా దుర్గ గుడి దగ్గర నుంచి గంగానమ్మ గుడి దగ్గర వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజి పనులు సగంలో వదిలివేసినారు. వాటిని వెంటనే పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ షేక్ హబీబుల్లా, 27వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

201/201- 27వ డివిజన్ నందు భోబులి శ్రీరాములు కమిటీ హాల్ మరమత్తులు, పాఠశాల మరుగుదోడ్లు మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

202/202- 27వ డివిజన్ పరిధిలోని కరెంట్ స్ధంబాలు చాలా వరకు డ్యామేజ్ అయినవి. వాటి స్థానములో క్రొత్త స్థంభాలు ఏర్పాటు చేసి ముఖ్య కూడలి నందు L.V ల్యాంప్స్, అడ్డ రోడ్డులలో ట్యూబ్ లైట్‌లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఆత్కూరి రవి కుమార్, 45వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

203/203- నగరపాలక సంస్ధ పరిధిలో విద్యుత్ శాఖ వారు ఏర్పాటుచేసి వున్న ట్రాన్స్‌ఫార్మర్లు కాని, స్తంభములు కాని, నగరపాలక సంస్థ అనుమతి లేని యెడల, అటువంటి వాటిని రోడ్లను విస్తరించునపుడు విద్యుత్ శాఖ వారి స్వంత ఖర్చులతో రోడ్డు ప్రక్కకు టౌన్ ప్లానింగ్ విభాగము వారు సూచించిన ప్రదేశములలో విద్యుత్ శాఖ వారిచే ఏర్పాటు చేయించుటకు మరియు భవిష్యత్తులో ఏర్పాటుచేయు ట్రాన్సుఫార్మర్లు గాని స్తంభములుగాని, విద్యుత్ శాఖ వారు టౌన్ ప్లానింగ్ వారి అనుమతి తప్పనిసరిగాను, టౌన్ ప్లానింగ్ వారు సూచించిన ప్రదేశములలో ఏర్పాటు చేయుటకు విద్యుత్ శాఖ వారికి తెలియపర్చి, తగు చర్యలు టౌన్ ప్లానింగ్ వారిని తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

204/204- నగరపాలక సంస్థ పరిధిలో గల విద్యుత్ శాఖ వారి కార్యాలయములకు గాని, సబ్-స్టేషన్ల స్థలములకు గాని, గెస్టు హౌస్‌లు, క్వార్టర్లు, ఖాళీ ప్రదేశములకు గాని నగరపాలక సంస్థకు చెల్లించవలసిన సొమ్ములను తక్షణమే విద్యుత్ శాఖ వారి నుండి వసూలు చేయుటకు రెవిన్యూ శాఖ వారిని తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పిన్నమనేని శివరంజని, 1వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

205/205- 1వ డివిజన్‌లో నీటి ఇబ్బందులు చాలానే ఉన్నాయి. మాకు బోరు ఒక్కటే వున్నది. అందువలన ఎత్తు మీద వున్న ప్రాంతాలకు నీళ్లు అందడం కష్టమవుతుంది. నీరు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి మా కాలనీకి 1, మురళీ నగర్‌కి 1, గాంధీజీ కాలనీకి 1 చొప్పున మూడు బోరులు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

206/206- 1వ డివిజన్‌లో వున్న కాలనీలలో ఒకటి అయిన షిరిడీ సాయి నగర్ కాలనీలో అవుట్ ఫాల్ డ్రైనేజీలు లేకపోవడంతో వర్షం వచ్చినప్పుడు నీరు నిలిచిపోవడంతో దోమలు వస్తున్నాయి. దోమలు వల్ల ప్రజలు బాగా ఇబ్బందిపడుతున్నారు. కావున, అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణమునకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

207/207- ప్రశాంత్ నగర్ కాలనీలో కూడా అవుట్ ఫాల్ డ్రైనేజీలు లేకపోవడంతో ప్రజలు యిబ్బందిపడుతున్నారు. ఊర్మిళా నగర్‌లోని పట్టా భూమి వద్ద కూడా అవుట్ ఫాల్ డ్రైనేజీలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున, అవుట్ ఫాల్ డ్రైన్ మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

208/208- 1వ డివిజన్‌లో యం.వి. ల్యాంపులు కావలసినదిగా కోరుతున్నాము. కావలసిన ప్రదేశాలు-
గాంధీజీ కాలనీలో - వినాయకుడి గుడి దగ్గర -1, ఫ్లై ఓవర్ దగ్గర - 1,
రెండు రోడ్డుల కార్నర్ దగ్గర - 1.
ఊర్మిళా నగర్‌లో - పట్టా భూమి దగ్గర -1, రామాలయం దగ్గర -1, ఫ్లై ఓవర్ దగ్గర -1.

మురళీ నగర్‌లో -ఫ్లై ఓవర్ దగ్గర -1, పవర్ ఆఫీస్‌లో -ఫ్లై ఓవర్ దగ్గర -1.
ఇవి కాక వంతెనల మీద కూడా కావలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

209/209- 1వ డివిజన్‌లో వున్న షిరిడీ సాయి నగర్ కాలనీ, ప్రశాంతి నగర్ కాలనీ, ఆదర్శ నగర్ కాలనీలలో రోడ్లు గుంటలు పడి బాగా పాడైపోయినాయి. కాబట్టి కొత్తగా రోడ్లు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

210/210- ఊర్మిళానగర్‌లో పట్టాభూమి నందు అసలు రోడ్లు వేయలేదు. కాబట్టి వర్షం వచ్చినప్పుడు చీకటిలోనూ ప్రజలు బాగా ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయాలను దృష్టిలో వుంచుకొని ఈ డివిజన్‌కు రోడ్లు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి షేక్ సోహేరా బాను, 6వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>

211/211- 6వ డివిజన్‌లోని చుట్టుగుంట లైన్స్ క్లబ్ రోడ్డు నందు నిర్మించుచున్న వాటర్ ట్యాంకు నిర్మాణం సగంలో ఆగిపోయి వున్నది. ఆ ప్రాంత వాసులు మంచి నీటికి ఇబ్బందులు పడుతున్నారు. ఆ ట్యాంకు నిర్మాణం పూర్తి అయితే చుట్టు ప్రక్కల ప్రాంతం వారికి మంచినీటి కొరత తీరుతుంది. దీనిని దృష్టిలో వుంచుకొని పనులను వేగవంతం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

212/212- 6వ డివిజన్‌లోని మసీదు వీధి - శ్రీలంక కొండ ప్రాంతంలో మెట్ల మార్గం పూర్తిగా దెబ్బతిని ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ మెట్ల మార్గాన్ని వేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

213/213- 6వ డివిజన్‌లోని మారుతీ నగర్, రవీంద్ర భారతి స్కూలు వద్ద చిన్నపాటి వర్షానికి కూడా ఏలూరు రోడ్డు నందు నీరు నిల్వ వుండి, స్కూలు విద్యార్థులకు, పాదచారులకు, వాహనదారులకు, తీవ్రమైన ఇబ్బంది కలుగుచున్నది. ఈ సమస్యను సత్వరమే పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

టు
అందరు వార్డు మెంబర్లకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, కమీషనర్ గారికి మరియు అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి మరియు అందరు అధికారులకు,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, నోటీసు బోర్డునకు.

**శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు, 42వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

214/214- 42వ డివిజన్‌లోని జంధ్యాల దక్షిణా మూర్తి స్కూలు మొత్తం 1/2 ఎకరము కలదు. దానిని సుమధుర కళానికేతన్ వారు వారి కార్యకలాపములు నిర్వహించుటకు 250 గ.ల స్థలమును పాత అధికారులు ఇచ్చినారని తెలిసినది. ఆ స్థలము మా రోడ్డులో వున్న ఏకైక కమర్షియల్ స్థలము, అటువంటి వాటిలో వార్డు ప్రజలు చిన్న చిన్న పెళ్ళిళ్ళు, ఫంక్షన్లు చేసుకొనుచున్నారు. కావున, ఆ స్థలమును ఎవ్వరికీ ఇవ్వకుండా ఇచ్చిన వారికి కూడా రద్దు చేయవలసినదిగా ప్రతిపాదన.

215/215- నగరపాలక సంస్థ ఎన్నికలలో గెలిచిన కొత్త కార్పోరేటర్లందరికీ వారి వారి డివిజన్ అభివృద్ధిబట్టి 50 లక్షలకు తగ్గకుండా ప్రతి వార్డునకు కార్పోరేటర్ పెట్టే ప్రతిపాదనలకు బడ్జెట్ కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గండూరి మహేష్, 47వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

216/216- 47వ డివిజన్ నందు వర్షపు నీరు అధికంగా నిలిచిపోవటం వలన ప్రజలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. అందుకుగాను సత్యన్నారాయణపురం నందు PIT నిర్మాణం జరపాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

217/217- 47వ డివిజన్ సత్యన్నారాయణపురం నందు కమర్షియల్ ఏరియా, బస్సుల రాకపోకలు, విద్యాలయాలు, హాస్పిటల్స్ ఉన్నందున ముఖ్యమైన కూడళ్లలో స్పీడ్ బ్రేకర్లు వేయుటకు ప్రతిపాదించుచున్నాను.

218/218- తుమ్మలపల్లి క్షేత్రయ్య కళా క్షేత్రం నందు ఆ కళాక్షేత్ర నిర్మాణానికి అన్ని రకాలుగా కృషి చేసిన తుమ్మలపల్లి అన్నపూర్ణమ్మ గార్ల దంపతుల విగ్రహ నిర్మాణం జరపాలని ప్రతిపాదించుచున్నాను.

219/219- విజయవాడ నగరంలో రోడ్లమీద తిరుగుతున్న ఆవులకు సంరక్షణా కేంద్రం ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి కె. రమాదేవి, 12వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

220/220- పటమటలో U.G.D. సమస్యలను పరిష్కరించుటకు ఎయిర్ టెక్ మిషన్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

221/221- పటమట 12వ డివిజన్‌లో NTR సర్కిల్ కృష్ణవేణి స్కూలు రోడ్డు నుండి అంబేద్కర్ నగర్ వరకు పాడైపోయిన సి.సి. డ్రైన్ పునః నిర్మాణం చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

222/222- పటమట 12వ డివిజన్‌లో కృష్ణవేణి స్కూలు రోడ్డులో వున్న పాతూరు నాగభూషణం పార్కుని పార్టీషన్‌చేసి షాపింగ్ కాంప్లెక్సు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

223/223- పటమటలంకలోని వల్లూరు సరోజినీ దేవి VMC స్కూల్ నందు ఇంగ్లీష్ మీడియం (1st to 5th) ను ప్రవేశపెట్టవలసిందిగా ప్రతిపాదనచేస్తున్నాను. ఇదే స్కూల్‌నందు టాయిలెట్స్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

224/224- 37వ డివిజన్ నందు గొల్లపాలెం గట్టు కొండ ప్రాంతంలో వున్న రిటైనింగ్ వాల్స్ అడ్డ రోడ్డులు కొన్ని నిర్మించినవి 20 నుండి 30 సం.ములు కావస్తున్నది. అందువలన అడ్డ రోడ్డులు ప్లాస్ట్రింగ్‌లు వూడిపోయి రిటైనింగ్ వాల్స్ అడ్డ రోడ్డులు బలహీనంగా పడిపోయే ప్రమాదకంగా వున్నవి. కావున ఈ క్రింది పేర్కొన్న ప్రాంతంలో మరమ్మత్తులు చేయించవలసినదిగా కోరుతున్నాను:

1. కొక్కిలిగడ్డ కొండలరావు అడ్డ రోడ్డు.
2. లంకే కోటేశ్వర రావు యింటి అడ్డ రోడ్డు.
3. చింత నారాయణ రావు యింటి వెనుక అడ్డ రోడ్డు.

కావున,పై అంశములను ప్రతిపాదించుచున్నాను.

225/225- విజయవాడ 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు, కొండ ప్రాంతములో ఈ క్రింది పేర్కొన్న వీధులలో రిటైనింగ్ వాల్స్ లేక ఆ వీధులలో ప్రజలు తీవ్ర యిబ్బందులు పడుతున్నారు. కావున వాటిని సి.సి. రిటైనింగ్ వాల్స్ నిర్మాణం చేయవలసినదిగా కోరుతున్నాను.

1. కొయ్య పాపారావు యింటి వీధి నుండి నూకాలమ్మ గుడి వీధి మారేడుపూడి సూరిబాబు యింటి వరకు (రిటైనింగ్ వాల్) అడ్డ రోడ్డును నిర్మించాలి.
2. గొల్లపాలెం గట్టు జెండా చెట్టు షేక్ పుల్లు యింటి నుండి లంకా ఏసుబాబు యింటి వీధి వరకు (రిటైనింగ్ వాల్) అడ్డ రోడ్డును నిర్మాణం చెయ్యాలి.

కావున పై విధముగా ప్రతిపాదించుచున్నాను.

226/226- విజయవాడ పశ్చిమ నియోజక వర్గంలో అత్యధిక మంది ప్రజల యొక్క ఆరోగ్య సంరక్షణకు అందుబాటులో వున్న షేక్ రాజా సాహెబ్ ప్రసూతి వైద్యశాలలో వైద్య సేవలు నామమాత్రంగా వున్నవి. దీనిని మన నగరపాలక సంస్థ గత కౌన్సిల్‌లో మినీ జనరల్ హాస్పిటల్‌గా అభివృద్ధి చెయ్యాలని ఏకగ్రీవంగా పలుమార్లు తీర్మానించిన దరిమిలా రాష్ట్ర వైద్య విధాన పరిషత్‌కి షేక్ రాజా సాహెబ్ ప్రసూతి వైద్యశాలలను పూర్తి హక్కులను నగరపాలక సంస్థ బదలాయించి మినీ జనరల్ హాస్పిటల్‌గా అభివృద్ధి చేయుటకు యిరు వైపుల నుండి ప్రతిపాదనలు అంగీకరించినారు. అయితే నేటి వారకు హాస్పిటల్ అభివృద్ది ఏ విధంగాను ముందుకు వెళ్ళటం లేదు. కావున, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మినీ జనరల్ హాస్పటల్‌గా షేక్‌రాజా సాహెబ్ హాస్పటల్‌ను అభివృద్ధికి తగు చర్యలు చేపట్టాలని ఈ కౌన్సిల్ ద్వారా కోరుతూ ప్రతిపాదించటమైనది.

227/227- 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు కొండ వైపు గల అవుట్ ఫాల్ డ్రైన్ పాడైపోయి కుచించుకుపోయినది. మురుగు నీరు పారుదల సక్రమంగా జరగటం లేదు. కావున పాడైపోయిన డ్రైనేజీని బాగు చేయవలసినదిగా ప్రతిపాదించటమైనది.

228/228- విజయవాడ 37వ డివిజన్ గొల్లపాలెంగట్టు కొండ ప్రాంతంలో ఈ క్రింది పేర్కొన్న వీధులలో పాడైపోయిన మురుగు కాలువలను బాగు చేయవలసినదిగా కోరుతున్నాను.

1. కొండ్రు బాబూరావు వీధి, 2. జెండా చెట్టు గంజిరిబోయిన నాగ యింటి వీధి,
3. బడుగు హేమరాజ్ వీధిలో కాలువ మెట్లు మరమ్మత్తులు చెయ్యాలి.
4. వాటర్ ట్యాంకు ఏరియా కుడి వైపు భాగం కాలువ మరమ్మత్తులు చెయ్యాలి.

<u>మహంతీపురం</u>: సాయిబాబా గుడి రోడ్డు కుడి వైపు డ్రైనేజి మరియు
ఎడమ వైపు డ్రైనేజి పాడైపోయినది బాగు చెయ్యాలి.

కావున, పై పాడైపోయిన కాలువలు, మెట్లు బాగు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

229/229- 37వ డివిజన్ గొల్లంపాలెం గట్టు, క్వారీ కొండ భాగంలో ప్రమాదకరంగా వున్న కొండ రాళ్ళను, చెట్లను తొలగించవలసిందిగా ప్రజల ప్రాణాలను, ఇళ్ళను కాపాడవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

**<u>శ్రీమతి కె.నాగ వెంకట శేషరాణి, 5వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

230/230- నార్ల వారి వీధికి సిమెంటు రోడ్డు అవడంవల్ల అది అక్కడక్కడ గోతులుపడి వుండటం వల్ల చాలా మంది పాదచారులు, శివాలయంకు వెళ్ళడం, వర్షం వస్తే ఎక్కడ గొయ్యి వున్నదో తెలియని పరిస్థితి. ఇటు పాదచారులకు, అటు బైకులపై వెళ్ళే వారికి మరియు వాహనములకు ఈ రోడ్డు చాలా ఇబ్బందికరముగా వున్నది. కావున పరిష్కారం కొరకు మరియు తారు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదన.

231/231- డివిజన్ నందు త్రాగు నీరు సమస్య ఎక్కువగా వున్నది. ఏప్రియల్, మే 2 నెలలు నీరు రాకపోవటం, జూన్ నుండి నీటి సమస్య సాల్వు అయినది అనుకుంటే కొంత ఏరియాలో భూమిలో వున్న పైపులు తుప్పుపట్టి వుండటం వలన అవి పగిలి, ఆ పైపుల ద్వారా మట్టి డ్రైనేజి వాటర్ మంచినీటిలో కలవటం వల్ల, పెద్ద వారికి, చిన్న పిల్లలకు వాంతులు, విరోచనాలు అవటం ద్వారా అనారోగ్యంగా వున్నందున సత్వర పరిష్కారం చూడవలసినదిగా ప్రతిపాదన.

232/232- పాత ఎంప్లాయిమెంట్ రోడ్డు మేదర్ బజార్ దగ్గర కల్వర్ట్ గురించి అక్కడ వంతెన పడిపోవటం, అక్కడ జనం రద్దీ ఎక్కువగా ఉండటం వలన జనం చాలా భయంగా వున్నారు. అదే రోడ్డులో సైడు కాలువలో వాటర్ అంతా రోడ్డు మీదకు రావటం లేక మురుగులాగా ఏర్పడటం అక్కడి ప్రజలు వెదురుతో కూడిన బుట్టలు, కుర్చీలు తయారుచేస్తూ ఉన్నారు, వాళ్ళకి ఇబ్బందికరంగా లేకుండా త్వరగా స్పందిస్తారని, కాలువపై వంతెన వేయాలని ప్రతిపాదన.

233/233- 5వ డివిజన్ మాచవరం డౌన్‌లో వున్న స్మశాన వాటిక వున్నది. ఆ స్థలము నందు హిందువులకు, క్రిస్టియన్స్‌కు ఉపయోగపడుతుంది. కాకపోతే హిందువులు దహనం చేస్తారు. క్రిస్టియన్స్ సమాధులు నిర్మించడం జరుగుతుంది. సమాధి నిర్మించడం వల్ల అక్కడ వున్న స్థలము చాలా తక్కువ అవుతుంది. దీనివల్ల హిందువులకు, ఇబ్బందికరంగా వున్నది. కావున ఎవరి స్థలము వారికి విభజించి అలాగే కొత్త సమాధులను నిర్మించకుండా చూడవలసినదిగాను మరియు స్మశానవాటికకు కావలసిన కనీస సౌకర్యములు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదన.

234/234- పోతినేని వారి వీధిలో ఉన్న ట్రాన్స్‌ఫారమ్ వల్ల చాలా ఇబ్బందిగా ఉన్నది. ఆ ట్రాన్స్‌ఫారమ్ పెట్టి చాలా సంవత్సరములు అయినది. అది తుప్పుపట్టి సందుకు అడ్డంగా ఉండటం వల్ల అక్కడ స్పీడు బ్రేకర్లు కూడా ఉండటం వలన ఎదురు బదురు వెహికల్స్‌కి ఇబ్బందిగా అవటం, ఆ ట్రాన్స్‌ఫారమ్ లోపల నుండి అప్పుడప్పుడు మంటలు రావటం వలన ఇబ్బందికరంగా ఉంది, కావున తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

235/235- నగరంలో అద్దెకున్న వారికి, ఇళ్ళు కేటాయించాలి అని కోరుతున్నాను. మరియు JNNURM ఇళ్ళ నిర్మాణములను త్వరితగతిన పూర్తి చెయ్యాలని కోరుతూ ప్రతిపాదన.

236/236- మన నగరంలో 16 డివిజన్‌లో కొండ ప్రాంతములో సుమారు 2 లక్షల మంది ప్రజలు నివాసం వుంటున్నారు. వారి యొక్క నివాసాలకు చెందిన పట్టాలు రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా ప్రతిపాదన.

237/237- 37వ డివిజన్ గొల్లపాలెం గట్టు, పంపింగ్ బూస్టర్ షెడ్ మరియు కొండపైన రిజర్వాయరు వద్ద వున్న పంపింగ్ బూస్టర్ షెడ్ పగిలిపోయి వర్షపు నీరు పంపింగ్ స్టేషన్‌లో వున్న మోటార్స్‌పై పడి కాలిపోతున్నాయి. దీని వలన మంచినీటి సరఫరాకు ఆటంకం ఏర్పడుతుంది. కావున పగిలిపోయిన రేకుల షెడ్డు స్థానములో సి.సి. శ్లాబ్ వేయవలసినదిగా కోరుతున్నాము. మరియు ఇక్కడ పనిచేస్తున్న వర్కర్స్‌కి ఎటువంటి నీడలేక ఎండకు, వానకు, చలికి యిబ్బందులకు గురియగుచున్నారు. కావున వర్కర్స్‌కు కూడా ఒక రూమ్ ఏర్పాటు చేయించవలసినదిగా ప్రతిపాదన.

238/238- ఆంధ్రప్రదేశ్‌లో సిమెంటు తయారీ కంపెనీల యాజమాన్యాలు పెంచిన సిమెంట్ ధరలను బిల్డర్లు, కాంట్రాక్టర్లతోపాటు పేద, మధ్య తరగతి సామాన్య ప్రజలకు కూడా తగ్గింపు చర్యలు చేపట్టే విధంగాను మరియు ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలలో ఉన్న 22 సిమెంటు తయారీ కంపెనీలు ఉత్పత్తి చేస్తున్న సంవత్సరానికి 80 మిలియన్ టన్నుల సిమెంట్‌ను ఒడిషా, కర్ణాటక, తమిళనాడు మహారాష్ట్రాలకు సగ భాగం ఎగుమతి చేయకుండా నివారించి ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు సిమెంటు ధరలు తగ్గించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదన.

239/239- నగరపాలక సంస్థలో పనిచేస్తున్న డ్వాక్వా పారిశుధ్య, ఔట్‌సోర్సింగ్ కార్మికులకు వేతనాలు పెంపుదల చేస్తూ మెమో నెం.2795 రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసినది. అయితే పారిశుద్యేతర కార్మికులు అయిన యితర కార్మికులకు, పార్కు, వాటర్ సప్లై, అండర్ గ్రౌండు వెహికల్ డిపో కార్మికులు, స్ట్రీట్ లైట్ వర్కర్స్, కాంట్రాక్ట్ కంప్యూటర్ ఎంప్లాయీస్‌కు తదితర రంగాలకు చెందిన కార్మికులకు వేతనాలు పెంపుదల చేయకుండా అన్యాయానికి గురికాబడ్డారు. కావున, మెమో నెం.2795 ద్వారా పారిశుద్యేతర కార్మికులకు వారి నైపుణ్యానికి అనుగుణంగా పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారి జీతాలు పెంపుదల చెయ్యాలని కోరుతూ ప్రతిపాదన.

240/240- నివాసాల మధ్య, ప్రార్థనాలయాలు, ఆసుపత్రి, విద్యాలయాల సమీపంలో ఏర్పాటు చేసిన బార్‌లు, బ్రాందీ షాపులను తొలగించుటకు లైసెన్స్‌లు రద్దుచేయవలసినదిగా కోరుతూ మరియు ఈ సంవత్సరం జూన్ నెల మాసంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అదనంగా మంజూరు చేసిన బార్‌లు, బ్రాందీ షాపు కేటాయింపులు రద్దు చెయ్యాలని, మధ్య నిషేదాన్ని రాష్ట్రంలో దశల వారీగా చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదన.

241/241- నగరంలో చిన్నపాటి వర్షాలకు పల్లపు ప్రాంతాలు నీటి ముంపుకు గురిఅవుతున్నాయి. కావున, వర్షపు నీటి ముంపు నివారణ చర్యలు చేపట్టవలసిందిగా కోరుతూ ప్రతిపాదన. మరియు ఒన్ టౌవున్ మురుగు, వర్షపు నీటి ముంపు నివారణ కొరకు చేపట్టిన ప్రణాళికలు పనులను పూర్తి చేయించవలసినదిగా ప్రతిపాదన.

242/242- నగరంలో పేద, మధ్య తరగతి ప్రజలు 200 చ.గ.ములు వరకు భవనాలు నిర్మించుకునేందుకు G + 2 వరకు తనఖాతో సంబంధం లేకుండా అనుమతులు మంజూరు చేసేందుకు నిబంధనలను మార్పు చెయ్యాలని కోరుతూ ప్రతిపాదన.

243/243- నగరంలో ఇంటి పన్నులులేని వారికి ఇంటి పన్నులు వేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

244/244- నగరంలో పలు ప్రాంతాలలో డోర్ నెంబర్ వరుస క్రమంలో లేనందున, గందరగోళంగా వున్నవి. కావున శాస్త్రీయంగా డివిజన్ వారీగా, వీధుల వారీగా నగరంలో ఇళ్ళ డోర్ నెంబర్స్ ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

245/245- నగరంలో పలు ప్రాంతాలలో రోడ్లు పాడైపోయినవి. దాని వలన పాదచారులు, వాహనదారులు తీవ్ర యిబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున అత్యవసరంగా పాడైపోయిన రోడ్లను బాగు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

**శ్రీ కె.వెంకటేశ్వరరావు, 38వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

246/246- 38వ డివిజనులోని బూరాడవారి వీధి సిమెంటు రోడ్డు టెండరు ప్రక్రియ 3 సంవత్సరముల క్రితం పూర్తి అయినది. అయినా ఈ రోజు వరకు పనిని ప్రారంభించలేదు. కావున తక్షణమే ఈ పనిని ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

247/247- 38వ డివిజనులోని తమ్మినవారి సందు మరియు భీమనవారి సందులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి (U.G.D) పనుల నిమిత్తము త్రవ్వి పూడ్చకుండా వదిలివేసినారు. పాదచారులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. కావున వెంటనే గోతులు పూడ్చే పనిని ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

248/248- 38వ డివిజనులోని సింహాద్రి సందులోని అడ్డరోడ్డు సత్యనారాయణస్వామి గుడి మెట్ల వద్ద 3 మీటర్ల డ్రైను పూర్తిగా దెబ్బతిని వున్నది. పాదచారులైన వృద్ధులు, పిల్లలు తీవ్ర ఇబ్బందిపడుతున్నారు. కావున తక్షణమే ఈ డ్రైన్ నిర్మాణము చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

249/249- 38వ డివిజనులోనున్న పైలావారి సందు పై భాగములో సత్యనారాయణస్వామి రిజర్వాయర్ క్రింద భాగమున 10 మీటర్ల సైడ్ డ్రైన్ దెబ్బతిని పూడుకుపోయిన కారణముగా పై నుండి వస్తున్న వాడుక నీరు మరియు వర్షపు నీరు మెట్ల మార్గముగా వస్తూ ఇళ్ల పునాదులలో చేరి దెబ్బతింటున్నాయి. ప్రజలు డ్రైన్‌లో కూడా జారిపడుతున్నారు. కావున తక్షణమే ఈ పనిని ప్రారంభించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30 వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు:-**

250/250- ఎన్.హెచ్.5 నుండి (హైదరాబాద్ నుండి) వచ్చు లారీలను, హెవీ గూడ్స్ వెహికల్స్‌ను, 30వ డివిజన్ నుండి మళ్ళించుచున్నారు. అనేక కాన్వెంట్‌లు, మున్సిపల్ స్కూల్స్, కాలేజీలు మా 30వ డివిజన్ నందు ఉన్నవి. తరచూ రోడ్డు యాక్సిడెంట్లు జరిగి అనేక మంది దుర్మరణం చెందుచున్నారు. కావున ఈ ట్రాఫిక్‌ను జక్కంపూడి ఫ్లై ఓవర్ మీదుగా మళ్లించమని ప్రతిపాదన.

251/251- కలరా హాస్పటల్ వద్ద నుండి పాల ఫ్యాక్టరీ వరకు రోడ్డు సెంట్రల్ డివైడర్‌ను నిర్మించవలసినదిగా ప్రతిపాదన.

252/252- మునిసిపల్ పారిశుద్ధ్య కార్మికులకు 1977 నందు కేటాయించిన క్వార్టర్స్‌ను (V.M.C.కాలని) వారికి స్వాధీన పరుస్తూ ఉత్తర్వులు జారీ చేయవలసినదిగా ప్రతిపాదన (వారు సుమారు 37 సం.ల నుంచి అందులో నివశించుచున్నారు)

253/253- కె.యల్.రావు పార్కును అభివృద్ధిపరచి, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దవలసినదిగా కోరుచున్నాను. పార్కు నందు పాడైపోయిన పిల్లల ఆటలకు సంబంధించిన పరికరములు, బోట్లు రిపేరు చేయించవలసినదిగా ప్రతిపాదన.

254/254- చిన్నపాటి వర్షాలకు మార్కుపేట, లంబాడీపేట, భీమనవారి పేట, ఎస్.ఎ.ఎస్. కాలేజి వెనుక భాగం వరకు సంబందించిన కొండ చరియలు విరిగిపడుచున్నవి. కావున అవసరమైన చోట రిటైనింగ్ వాల్స్ నిర్మించవలసినదిగా ప్రతిపాదన.

255/255- కె.యల్.రావు నగర్, అంబేద్కర్ నగర్, రాజీవ్‌శర్మ నగర్ వెంబడి వున్న అవుట్‌ఫాల్ డ్రయిన్‌ను వెంటనే నిర్మించవలసినదిగా ప్రతిపాదన.

256/256- అండర్ గ్రౌండ్ డ్రైయినేజి నిమిత్తం కటింగ్ చేసిన రోడ్లను వెంటనే పునర్ నిర్మించవలసినదిగా కోరుచున్నాము. నిర్మించిన రోడ్లకు సెంటర్ ర్యాంపును నిర్మించవలసినదిగా ప్రతిపాదన.

257/257- 2013 నందు రిటైరైన పి.హెచ్. వర్కర్సుకు ఇంత వరకూ బెనిఫిట్స్ మంజూరు చేయలేదు. వారికి పెన్షన్ మరియు ఇతర బెనిఫిట్స్ వెంటనే మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదన.

258/258- స్థానిక 30వ డివిజన్‌లో మెయిన్‌రోడ్ మరియు కె.యల్.రావు పార్కు రోడ్డు మార్జిన్‌లో ఫైర్‌స్టేషన్ ప్రక్కగల వి.యం.సి. స్థలము నందు 3x3 చదరపు గజముల స్థలమును "భారతరత్న" సెయింట్ మదర్ థెరిస్సా గారి పూర్తి సైజు విగ్రహమును ఏర్పాటు చేసుకొనుటకు హెల్ప్ ది హోప్‌లెస్ (హెల్ప్ లెస్ సర్వీస్ సొసైటి) వారు తమ సొంత ఖర్చులతో ఏర్పాటు చేసుకొనుటకు ముందుకు వచ్చియున్నారు. కావున పై కోరబడిన స్థలము నందు సెయింట్ మథర్ థెరిస్సా గారి విగ్రహము ఏర్పాటు చేసుకొనుటకు అనుమతి ఇప్పించగలరని ప్రతిపాదన.

**<u>శ్రీ యన్.బాలస్వామి (బాల), 21వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>:-**

259/259- 21వ డివిజన్ నందు వర్షాకాలం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ పురాతన పైపు లైన్ల వలన మరియు సైడ్ డ్రైన్‌లు సక్రమంగా లేకపోవుట వలన ఉన్న సైడ్ డ్రైన్‌లు కూడా మూసుకుపోవటం వలన, వర్షపు నీరు రోడ్ల పై నిల్వ ఉండి, వాహన చోదకులు మరియు పాదచారులు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు. అందువలన అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు అనేక వ్యాధుల బారిన పడుతున్నారు. కావున అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించి పునర్వ్యవస్థీకరణ చేసి క్రొత్త పైపు లైన్లతో ఈ సమస్యను పరిష్కరించాలని ప్రతిపాదించడమైనది.

260/260- 21వ డివిజన్‌లోని సూర్యారావుపేట, గవర్నర్‌పేటలోని నివాసాల మధ్య ఉన్న చెత్తకుండీల వలన దుర్గంధం వెదజల్లి ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. కావున వాటిని నివాసాలకు దూరంగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

261/261- 21వ డివిజన్ నందు ట్రాఫిక్ పెరగటం వలన, వ్యాపార కేంద్రం కావటం వలన ఏలూరు రోడ్డు, బీసెంటు రోడ్డు కలిసే చోట పెన్ కార్నర్ దగ్గర నుండి ఏలూరు రోడ్డు మీదుగా సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వరకు "ఫుట్ ఓవర్ బ్రిడ్జి" నిర్మించాలని, దీని వలన ప్రజలు, వినియోగదారులు ఏలూరు రోడ్డు క్రాస్ చేయాలంటే ఇబ్బంది లేకుండా ప్రమాదాల బారిన పడకుండా ఉంటారు. ఈ బ్రిడ్జి నిర్మాణం వలన ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. ప్రమాదాలను తగ్గించవచ్చు. కావున ఈ "ఫుట్ ఓవర్ బ్రిడి" ని నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

262/262- 21వ డివిజన్‌లోని గవర్నపేట, సూర్యారావుపేటలోని కార్పోరేషన్ వీధులు చిన్నవిగా ఉండటం వలన, ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల వర్షాకాలం డ్రైనేజీ సమస్యలు (భూగర్భ) ఎక్కువగా ఉత్పన్నం అవుతాయి. కాబట్టి పెద్ద "ఎయిర్ టెక్" వ్యానుల స్థానంలో "చిన్న ఎయిర్ టెక్" వ్యానుని ఏర్పాటు చేయాలని దీని వలన కంప్లైంట్‌లు సత్వరమే వేగంగా పరిష్కరించటానికి చిన్న చిన్న సందుల్లో సులభంగా వ్యాను తిరగటానికి వీలవుతుంది. కాబట్టి ఇటువంటి వ్యానును కావాల ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు</u>**:-

263/263- గత ప్రభుత్వం 2003వ సంవత్సరములో న్యూ రాజరాజేశ్వరిపేటలో మరియు వాంబే కాలని ప్రాంతాలలో నిరుపేదలకు 8883 ఇళ్ళను ప్రభుత్వం వారు మంజూరుచేసినారు. ఇప్పుడు ఇళ్ళకు రిజిస్ట్రేషన్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు. కనుక ఇళ్ళకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించవలసినదిగా కోరుచున్నాను.

**<u>శ్రీ జి.వి. నరసింహారావు, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-</u>**

264/264- స్థానిక 23వ డివిజన్‌లో గల పాత పోలీస్ స్టేషన్ రోడ్డు (ఫీడర్ రోడ్డు, చెత్త డంపింగ్ యార్డుల వలన నేషనల్ హైవే మీద నుండి కృష్ణలంక లోనికి వచ్చె వాహనములకు మరియు ఫీడర్ రోడ్డు నుండి నేషనల్ హైవే మీదికి వెళ్ళే వాహనములకు చెత్త కనబడకుండ పెట్టి బోర్డు ఉండటం వలన నిత్యం అనేక యాక్సిడెంట్స్ జరుగుతున్నవి. అలాగే చెత్త డంపింగ్ యార్డు (బాక్సు) వలన పేద, మధ్య తరగతి వారికి అనేక అంటువ్యాదులు మరియు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, కామెర్లు, అనేక వ్యాదుల బారినపడుతున్నారు. అనారోగ్య సమస్యలకు గురి అగుచున్నారు. దీనికి దగ్గరలో బర్మా సీతారామయ్య ఎలిమెంటరీ స్కూలు ఉండటం వలన దీని నుండి వచ్చు మురుగువాసన, దోమలు, ఈగల వలన పిల్లలు కూడా అనేక ఇబ్బందులు పడుచున్నారు. కావున ఈ డంపర్ బిన్స్‌ను మరొక ప్రదేశమునకు తరలించి ప్రజలకు ఇబ్బంది కలుగకుండ చూడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

265/265- స్థానిక 23వ డివిజన్‌లో అండర్ గ్రౌండు డ్రైనేజి వలన ప్రతిరోజు ప్రజలు అనేక ఇబ్బందులు పడుచున్నారు. డివిజన్‌లో ప్రతిరోజు 10 కంప్లైంట్స్ వచ్చుచున్నవి. పైపు లైను సామర్ధ్యాన్ని పెంచి ప్రజలకు ఇబ్బంది కలుగ కుండా చూడవలసినదిగా ప్రతిపాదించునున్నాను.

ముఖ్యంగా మెట్ల బజారు చివర భాగం, పాత పోలీస్ స్టేషన్ చివరిబాగం, గుంటూరువారి వీధి, మన్నంవారి వీధి, బీచ్ రోడ్డు, సుబ్బరామ్ నగర్ 4వ లైను, 5వ లైను లాల్ బహుదూర్ శాస్త్రి వీధి నందు గల యు.జి.డి. సమస్యను శాశ్వితముగా పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

266/266- స్థానిక 23వ డివిజన్‌లో వృద్ధాప్య పింఛన్‌దారులకు ప్రతినెల నిర్ణీత తేదీని కేటాయించవలెను. వృద్ధులు, వికలాంగులు, వితంతులు సరైన తేది తెలియక అనేక ఇబ్బందులు పడుచున్నారు. స్థానిక కార్పోరేటర్‌గారి యొద్దకు మరియు కార్పోరేషన్ ఆఫీసు దగ్గరకు తిరుగుచున్నందున ప్రతినెల ఒక తేదీని నిర్ణయించవలసినదిగా కోరుచు ప్రతిపాదించుచున్నాను.

267/267- స్థానిక 23వ డివిజన్‌లో కృష్ణలంక బి.ఆర్. అంబేద్కర్ పార్కులో నిరుపయోగంగా పడిఉన్న ఒక షెడ్‌ను స్థానిక 23వ డివిజన్ ప్రజల అవసరార్ధం కర్మల భవనంగా ఉపయోగించుటకు మరియు స్థానిక ప్రజల అవసరాల కొరకు కేటాయించడం వలవ కార్పోరేషన్‌కు ఆదాయం, మరియు స్థానిక పేద ప్రజలకు అందుబాటులో ఉండుటకుగాను, కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

268/268- స్థానిక 23వ డివిజన్ రణదీవ్ నగర్, కరకట్ట నుండి 300 మీటర్ల వరకు బిల్డింగ్ ప్లాన్స్ మంజూరు చేయడంలేదు కావున స్థానిక ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్లాన్స్‌ను మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

269/269- స్థానిక 23వ డివిజన్ నందు శానిటరి డివిజన్ నందు పనిచేయుచున్న శానిటేషన్ సిబ్బందికి తగిన పరికరములు లేక చాలా ఇబ్బంది పడుచున్నారు. మరియు పనులు సరిగా పూర్తి అవడంలేదు కావున సిబ్బందికి ట్రాలీలు, రిక్షాలు, శానిటేషన్ పరికరాలు తగినన్ని ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు</u>:-**

270/270- నగరంలో జె.యన్.యన్.యు.ఆర్.యం. పథకం ద్వారా 28 వేల ఇళ్ళు మంజూరు అయినవి నిర్మించవలసివుండగా 10 వేల ఇళ్ళను నిర్మించలేమని నగరపాలక సంస్థ విముఖత చూపటం సంబంధిత డిపార్ట్‌మెంట్ వారికి లేఖను పంపించటం వల్ల 10 వేల మంది లబ్ధిదారులకి అన్యాయం జరుగుతుంది. దీనివలన నగరపాలక సంస్థకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావల్సిన గ్రాంటులు, బకాయిలు రాబట్టేవిధంగా కౌన్సిల్ కృషి చెయ్యాలని, మంజూరు అయిన 28 వేల ఇళ్ళు నిర్మించాలని కొరుతూ ప్రతిపాదించటమైనది.

271/271- నగరంలో రోడ్లు నిర్మాణాలకు అభివృద్ధికి 10 కోట్ల రూపాయిలు వర్షపు నీరు సక్రమంగా పారుదల కొరకు డ్రైన్‌లు నిర్మాణాలకు 47 కోట్ల రూపాయిలు గత రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన 57 కోట్ల నిధులను ఇప్పుడున్న రాష్ట్ర ప్రభుత్వం నిలుపుదల చేయటం సమంజసం కాదు. నగరానికి రావలసిన నిధులు నిలుపుదల చేయటం వలన నగరాభివృద్ధి కుంటుపడుతుంది.

కావున రోడ్లు, డ్రైనేజీ అభివృద్ధి పనులుకు గత ప్రభుత్వం కేటాయించిన 57 కోట్ల రూపాయల నిధులను ప్రస్తుత ప్రభుత్వం వెంటనే కేటాయింపు చెయ్యాలని కోరుతూ ప్రతిపాదించటమైనది.

**శ్రీ బోండా ఉమామహేశ్వర రావు,**
**విజయవాడ సెంట్రల్ నియోజక వర్గ యం.యల్.ఏ., గారి ప్రతిపాదనలు:-**

272/272- బుడమేరు వంతెన కూడలి (గవర్నమెంటు ప్రెస్ వద్ద) "అల్లూరి సీతారామ రాజు కూడలి"గా పేరు మార్పు చేయవలసినదిగా స్థానికులు చాలా కాలముగా కోరుచున్నారు.

కనుక ప్రజల కోరిక ననుసరించి స్వాతంత్ర్య సమర యోధులు స్వర్గీయ అల్లూరి సీతారామరాజు గారి జ్ఞాపకార్థం బుడమేరు వంతెన కూడలిని "అల్లూరి సీతారామ రాజు కూడలి"గా పేరు మార్పు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

273/273- స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహము అజిత్‌సింగ్ నగర్ ప్లైపుల రోడ్డు నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేయవలసినదిగా 55, 56, 57, 58, 59 డివిజన్ల స్థానికులు ఎన్నో ఏళ్ళుగా కోరుచున్నారు.

కనుక స్వర్గీయ నందమూరి తారక రామారావు (ఎన్.టి.ఆర్.) గారి సేవలకు గుర్తింపుగా నందమూరి తారక రామారావు గారి కాంస్య విగ్రహము ప్లైపుల రోడ్డు నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

274/274- Rajiv Aavas Yojana పథకం క్రింద పూరిపాకలు లేకుండా పక్కా గృహాలు నిర్మించాలన్న ఉద్దేశ్యంతో అప్పటి కేంద్ర మంత్రివర్యులు అట్టహాసంగా 20 కోట్ల నిధులతో గృహ నిర్మాణాన్ని ప్రారంభించాలని 48వ డివిజన్ పరిధిలో శంకుస్థాపన చేసినారు. ఆ పథకం త్వరగా ప్రారంభించాలని ప్రతిపాదించుచున్నాను.

275/275 -48వ డివిజన్‌కి సంబంధించి యు.జి.డి. విభాగానికిగాను సిబ్బంది కొరత ఎక్కువగా వున్నది. కాబట్టి సిబ్బందిని పెంచమని కోరుతూ ప్రతిపాదించడమైనది.

276/276- ఆదార్ అనుసంధానం ఖచ్చితం అని, లేని పక్షంలో పింఛన్లు జారీ చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వం ఆర్డరు జారీ చేసింది. కాని అర్హులైన వృద్దులు నమోదు కొరకు ఆయా ఆదార్ నమోదు కేంద్రాలకు వెళితే ఐరిష్ మరియు తంబ్ ప్రింట్స్ పడటం లేదని వెనక్కి పంపుతున్నారు. అర్హులైన వృద్దులకు ఆదార్ అనుసంధానం లేకుండా పింఛన్లు పంపిణీ చేయవలెనని ప్రతిపాదన.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

277/277- ఆంధ్రప్రదేశ్‌లో సిమెంటు తయారీ కంపెనీల యాజమాన్యాలు సిమెంట్ ధరలను విపరీతంగా పెంచడంవలన, మున్సిపల్ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు, కాంట్రాక్టర్లు టెండర్లు వేయుటకు భయాందోళనలు చెందుతున్నారు. దీనివలన అభివృద్ధి కుంటుపడుతుంది. దీనితోపాటు నగరములోని పేద, మద్య తరగతి ప్రజలు గృహ నిర్మాణాల ఖర్చుతో భారం పెరిగిపోతుంది. నగరపాలక సంస్థ అభివృద్ధి పనుల అంచనా విలువలు పెరిగి నగరపాలక సంస్థపై అదనపు భారం పడుతుంది. కావున, సిమెంటు యజమానులు, బిల్డర్లకు, బడా కాంట్రాక్టర్లకు యిస్తున్న రాయితీని మున్సిపల్ కాంట్రాక్టర్లకు యిచ్చే విధంగాను సిమెంటు బస్తా రేట్లు సాధ్యమైనంత మేర తగ్గించుటకు రాష్ట్ర ప్రభుత్వంపై స్థానిక సంస్థల తీర్మానాల ద్వారా వత్తిడి పెంచాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కోసూరు శైలజ, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు :-**

278/278- ఏలూరు రోడ్డు అతి రద్దీగా ఉండి ప్రయాణీకులు నానా కష్టాలు పడుచున్నందున, విజయ డైరీ పార్లర్ నుండి బి.ఆర్.టి.ఎస్. రోడ్డు వరకు యిటు సాంబమూర్తి రోడ్డుకు పేరలల్‌గా రోడ్డు వెడల్పు చేయవలసినదిగా ప్రతిపాదన.

279/279- సీతారామపురంలో ఉన్నటువంటి డ్రైనేజి మురుగును రైవస్ కాలువలో వదిలి అక్కడ ఉన్నటువంటి వారికి అనారోగ్యం అసౌకర్యం కలుగుతున్నందున డ్రైనేజీ పంపింగ్ నందు ఉన్నటువంటి మోటార్లు కొత్తగా అమర్చవలెను.

280/280- 20వ డివిజనులో యు.జి.డి.బాగా యిబ్బందికరంగా ఉన్నందున గత 30, 40 సంవత్సరములు క్రింద నిర్మించిన అండర్ గ్రౌండ్ పైప్స్‌ను తీసి సైజు పెంచి పెద్దవి ఏర్పాటు చేయవలెను.

281/281- నీటి పన్నును గత స్పెషల్ ఆఫీసరు గారి పాలనలో పెంచిన 7% అమలు చేస్తే కొత్తగా ఏర్పడిన కౌన్సిల్ పెంచింది అని ప్రజలలో అపోహ ఏర్పడుతోంది. కావున నీటి ఛార్జీలు పెంచవద్దని ప్రతిపాదన.

**శ్రీ నందెపు జగదీష్, 57వ వార్డు మెంబరుగారి ప్రతిపాదనలు :**

282/282- 57వ డివిజన్‌లో పటేల్‌నగర్ కార్నర్ నందు కట్టరోడ్డు ఎల్.బి.నగర్ నందు స్పీడ్ బ్రేకర్స్ వేయవలసినదిగా ప్రతిపాదన.

283/283- 57వ డివిజన్ నందు మంచినీరు ఉదయం 45 ని.లు మాత్రమే విడుదల చేస్తున్నారు. సమయం పెంచుటకు ప్రతిపాదన.

284/284- 57వ డివిజన్ నందు ఎ.పి.ఎస్. రెడ్డి రోడ్డు, చిన్న సందుల్లో పాయకాపురం, ప్రశాంతినగర్ సందుల్లో రోడ్లు వేయుటకుగాను ప్రతిపాదన.

285/285- 57వ డివిజన్‌లోని యిళ్లల్లో కరెంటు స్థంభాలు ఉన్నవి. వాటని తీసి, కొత్తవి ఏర్పాటు చేయుటకు మరియు వీధిలైట్ల యొక్క మెటీరియల్స్ సప్లయ్ చేయుటకు ప్రతిపాదన.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37 వ వార్డు మెంబరుగారి ప్రతిపాదన:**

286/286- విజయవాడ నగరపాలక సంస్థకు చెందిన ఆస్థులు, బిల్డింగ్స్ బ్యాంకులో తాకట్టులో ఉన్నవి. మునిసిపల్ కాంట్రాక్టర్లకు వర్కు బిల్లులు చెల్లించనందున అభివృద్ధి పనులు జరగడం లేదు. ఉద్యోగుల వేతనాలు చెల్లించడంలో జాప్యం జరుగుచున్నది. నగరపాలక సంస్థ ఆర్థిక సంక్షోభం నుండి రక్షించుటకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావలసిన నిధులు వెంటనే విడుదల చేయించడంతోపాటు, ఉద్యోగులకు సంబంధించిన వేతనాలు 010 పద్దు అనగా ట్రెజరీ ద్వారా చెల్లించునట్లు రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి పరిష్కరించబడాలి.

